


జగనాసుర వధ
రేపటినుంచి మొదలు
ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న
నామినేషన్ల ప్రక్రియ రేపటి నుంచే..
దళపతుల (అభ్యర్థులు) మోహరింపు
ధర్మరక్షకులెవ్వరు?
రాక్షస ప్రతినిధులెవ్వరు?
ఏప్రిల్ 25 వరకు నామినేషన్లు
మంచి చెడుల మధ్య పోరాటానికి సన్నాహం
అను నిత్యం.. అత్యంత కీలకం..
నరకాసుర వధకు ముహూర్తం మే13
గుర్తుంచుకోండి! ఇక 26 రోజులు
కూటమి గెలుపే ప్రజల విజయం
జై ఆంధ్రప్రదేశ్! జయహో ఆంధ్రప్రదేశ్



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ఏపీని ఓ సైకో పాలిస్తున్నారు. అరాచక పాలనతో ప్రజలను అగం చేస్తున్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టడమే జగన్ పని. రాష్ట్రంలో దొంగలు పడ్డారు.. అందరం కలిసి కాపాడుకోవాలి. ఐదేళ్లపాటు ప్రజలు అనేక బాధలు పడ్డారు. రూ.10 ఇస్తూ.. రూ.100 దోచేశారు. నేను వస్తే పెట్టుబడులు వస్తాయి. జగన్ వస్తే గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ వస్తోంది. ఉద్యోగం కావాలా? డ్రగ్స్ కావాలో మీరే తేల్చుకోండి. నేను కూడా పోరాటం చేయకుంటే రాష్ట్రం నష్టపోతుంది. రాష్ట్రాన్ని కాపాడాలనే ఏకైక ధ్యేయంతో పనిచేస్తున్నా

- నారా చంద్రబాబునాయుడు

# నాలుగు రోజులైనా గులకరాయి జాడే లేదు!

- విసిరింది మాత్రం సతీష్ అట
- పోలీసుల అదుపులో నలుగురు?
- క్వార్టర్ ఇచ్చారు, కూలి ఇవ్వలేదు
- కోపంతో రాయి విసిరానంటున్న సతీష్?
- మా పిల్లలను అన్యాయంగా నిర్బంధించారు
- పోలీసులపై వడ్డెర కాలనీ వాసుల ఆగ్రహం
- ఆత్మహత్యలు చేసుకుంటామంటూ ఆందోళనలు..
- డామిట్.. కథ అడ్డం తిరుగుతోందా?

2



సీఎం జగన్‌పై రాయి విసిరిన కేసులో తమవారిని అక్రమంగా నిర్బంధించారంటూ ఆందోళన చేస్తున్న విజయవాడ వడ్డెర కాలనీవాసులు

ఇస్తానన్న రూ.350 ఇవ్వకపోతే

## మండదా అక్కా, మండదా చెల్లీ!

- జగన్‌పై లోకేష్ సెటైర్లు

అమరావతి (చైతన్యరథం): సీఎం జగన్‌పై ఎక్స్‌వేదికగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్‌పై విజయవాడలో ఆకతాయి రాయి విసిరిన సంగతి తెలిసిందే. అయితే, సతీష్ అనే యువకుడు సీఎం జగన్‌పై రాయి విసిరినట్టుగా మీడియాలో ప్రసారమవుతోంది. క్వార్టర్ బాటిల్, రూ.350 డబ్బులు ఇస్తామని వైసీపీ నేతలు తనను సీఎం సభకు తీసుకువచ్చారని, క్వార్టర్ బాటిల్ ఇచ్చి, డబ్బులు ఇవ్వలేదని ఆ యువకుడు పోలీసులకు చెప్పినట్టు కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయి. సీఎం జగన్ సోమవారం గుడివాడ సభలో మండదా అక్కా, మండదా చెల్లీ, మండదా తమ్ముడూ, మండదా అన్నా అంటూ తన ట్రేడ్ మార్క్ ప్రసంగం చేశారు.

ఈ నేపథ్యంలో, ఆ ప్రసంగం స్టైల్‌లోనే లోకేష్ సెటైర్లు వేశారు. ఇది క్వార్టర్ మేటర్...ఇస్తానన్న రూ.350ఇవ్వకపోతే మండదా అక్కా.. మండదా చెల్లీ, మండదా తమ్ముడూ, మండదా అన్నా...! అంటూ ఎద్దేవా చేశారు.

నేడు పెడన, మచిలీపట్నంలో **చంద్రబాబు ప్రజాగళం సభలు** 3

సలహాదారులకూ **కోడ్ వర్తిస్తుంది** - ఆదేశాలు జారీ చేసిన ఈసీ 5

**జనసేనకే గ్లాసు గుర్తు** నిర్ధారించిన హైకోర్టు 5

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న **అధికారులు, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి: వర్ల** 5

తోట త్రిమూర్తులను **వైసీపీ నుంచి బహిష్కరించాలి** - జవహర్ 6

**బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ ఔట్** - వాసుదేవరెడ్డిని బదిలీ చేసిన ఈసీ 5

**తీర ప్రాంతంపై జగన్ కళ్లు..: ఆనం** 8

రాష్ట్రానికి ఈ ఎన్నికలు

## అత్యంత కీలకం

- చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి భవిష్యత్
- అరాచక పాలనను అంతమొందించి రాష్ట్రాన్ని కాపాడుకుంటాం
- టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం నేతల ఉద్ఘాటన

- వివరాలు 2 పేజీలో..

జగన్‌లో పెరిగిపోతున్న

## నైరాశ్యం, దిగజారుడుతనం

- భీమవరం సభలో అవే రోత మాటలు, వ్యక్తిగత దాడులు
- చెప్పిన అబద్ధాలనే వల్లె వేసిన ముఖ్యమంత్రి
- అభివృద్ధి శూన్యతను కప్పిపుచ్చుకునేందుకు నానాపాట్లు
- చంద్రబాబు బ్రాండ్‌ను దెబ్బతీయడానికి అగచాట్లు

3

కూటమిదే

## ప్రభంజనం

- ఎన్డీఏకు 20 లోక్‌సభ సీట్లు, 47 శాతం ఓట్లు
- వైసీపీకి 5 సీట్లు, 40 శాతం ఓట్లు
- ఏబీపీ - సీఓటర్ సర్వేలో వెల్లడి

3



## బహిరంగ పొత్తులు vs చీకటి పొత్తులు

- నిజంగా పొత్తులు చిత్తయితే నీలి సాక్షి దాన్ని విస్మరిస్తుందిగా
- రోజూ పొత్తులపై చిచ్చు పెట్టే రోత రాతలెందుకు? పొత్తులతో బందిపోట్ల చెడ్డీలు తడిచిపోతున్నందుకేగా
- ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడడానికే టీడీపీ.. జనసేన.. బీజేపీ బహిరంగ పొత్తులు
- ప్రజల ఆస్తులు... ప్రభుత్వ నిధులు లూటీకే మాఫియాలతో జగన్‌రెడ్డి చీకటి పొత్తులు
- తమ కంట్లో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెతకడం నీలి సాక్షి నైజం

- గురజాల

ప్రజా గెలుపు కోసం

## ఎన్నికల క్షేత్రంలోకి టీడీపీ ప్రవాసాంధ్రులు



- రాష్ట్ర హితం కోసం చంద్రబాబు గెలుపే లక్ష్యం
- ఇప్పటికే ప్రచారంలోకి దిగిన 1500 మంది ప్రవాసాంధ్రులు
- నెల రోజుల ముందే స్వస్థలాలకు
- స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని నేతల పిలుపు

6

## సీఎస్, డీజీపీని బదిలీ చేయాలి

- ఇంటెలిజెన్స్ చీఫ్‌ని కూడా..
- ఈసీకి ఎన్డీఏ నేతల ఫిర్యాదు
- ఈసీ వద్దకు వెళ్లిన అరుణ్ సింగ్, కనకమేడల, నాదెండ్ల, జీవీఎల్
- ఏపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఫిర్యాదు

8

జగన్‌కు ఓటు వేస్తే

## దొంగ చేతికి తాళం ఇచ్చినట్లే

ఎమ్మిగనూరులో బాలకృష్ణ ధ్వజం



- వివరాలు 4 పేజీలో..

# నాలుగు రోజులైనా గులకరాయి జాడే లేదు!

- విసిరింది మాత్రం సతీష్ అట
- పోలీసుల అదుపులో నలుగురు?
- క్వార్టర్ ఇచ్చారు, కూలి ఇవ్వలేదు
- కోపంతో రాయి విసిరానంటున్న సతీష్?
- మా పిల్లలను అన్యాయంగా నిర్బంధించారు
- పోలీసులపై వడ్డెర కాలనీ వాసుల ఆగ్రహం
- ఆత్మహత్యలు చేసుకుంటామంటూ ఆందోళనలు..
- డామిట్.. కథ అడ్డం తిరుగుతోందా?

అమరావతి (చైతన్య రథం): సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రిపై రాయిపడి నాలుగు రోజులవుతున్నా -గాయపర్చిన రాయి జాడ కనుక్కోలేకపోయారు పోలీసులు. సంఘటన జరిగిన ప్రదేశంలో గాయపర్చిన రాయినే కనుక్కోలేకపోతే -పెను ప్రమాదాల నుంచి ముఖ్య వ్యక్తులకు ఎలా రక్షణ ఇస్తారన్న ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. పోలీస్ అసమర్థతపై ఆదినుంచీ అపనమ్మకాలు ప్రబలుతున్న నేపథ్యంలో -ముఖ్యమంత్రిపై రాయి దర్యాప్తును సజావుగా ముందుకు నడిపించగలరా? కేసు నిగ్గు తేల్చగలరా? అన్న సందిగ్ధం రాష్ట్ర ప్రజల్లో ముసురుకుంటోంది. 'మరేదైనా సాధారణ కేసైతే- సమస్యను సాగదీయకుండా పరిష్కరించేవాళ్లం. ఇది ముఖ్యమంత్రికి సంబంధించిన కేసు. దర్యాప్తులో లోతైన వ్యవహాలు చాలా ఉంటాయి. ఆషామాషీగా తీసుకోలేం' అంటూ కిందిస్థాయి పోలీస్ అధికారి ఒకరు వ్యాఖ్యానించడాన్ని చూస్తే, దర్యాప్తు వ్యవస్థ ఎంత వత్తిడికి గురవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇదిలావుంటే -మంగళవారంనాటి పరిణామాల్లో నలుగురు కుర్రాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌పైకి రాయి విసిరిన ఆకతాయిగా అనుమానిస్తూ అజిత్‌సింగ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన సతీష్, అతని వెంటవున్న ఆకాష్, దుర్గారావు, చిన్న అనే ముగ్గురు అనుమానితులను సిట్ దుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ముఖ్యమంత్రి పైకి రాయి ఎందుకు విసిరారన్న ప్రశ్నకు సతీష్ విస్మయకర సమాధానాన్ని ఇచ్చినట్టు చెప్తున్నారు. 'ముఖ్యమంతి సభకు హాజరైతే క్వార్టర్ మందు, బిర్యానీ, 350 కూలీ ఇస్తామన్నారు. కూలి మాట్లాడిన నాయకులు మందు పోశారు, బిర్యానీ ప్యాకెట్ ఇచ్చారుగానీ, కూలి ఎగ్గొట్టారు. పొద్దంతా తిప్పించుకుని డబ్బు ఎగ్గొట్టే సరికి కడుపుమండింది. దీనంతటికీ కారణం జగన్ కనుక -రాయి విసిరాను' అంటూ సతీష్ విస్మయకర సమాచారం బయటపెట్టినట్టు తెలుస్తోంది. -ఫుట్‌పాత్‌మీద వేసే టైల్స్ పెంకు (చిల్ల పెంకు) విసిరానని సతీష్ సమాచారమిచ్చినట్టు పోలీస్ వర్గాలే లీకులిస్తున్నాయి. దీంతో -గులకరాయి ప్లేస్‌లోకి టైల్స్ పెంకు వచ్చినా.. సతీష్ చెప్పింది నిజమో కాదో నిర్ధారించుకునే పనిలో పడ్డారు పోలీసులు. ఉద్దేశపూర్వకంగానే జగన్‌పై విసరడానికి టైల్స్ పెంకును జేబులో పెట్టుకుని వచ్చాడని, అకస్మాత్తుగా దాడి చేశాడనే పోలీస్ వర్గాలూ నమ్ముతున్నాయి.

## డామిట్.. కథ అడ్డం తిరిగిందా?

సీఎం జగన్‌పై రాయి విసిరిన కేసులో తమవారిని అక్రమంగా నిర్బంధించారంటూ విజయవాడ వడ్డెరకాలనీ వాసులు ఆందోళనలతో రోడ్డెక్కారు. పోలీస్ తీరును నిరసిస్తూ డాబాకొట్ల సెంటర్లో రాస్తారోకో చేపట్టడం -నడుస్తున్న డ్రామాకు భంగం కలిగించే అంశమే. రూ.200 ఇస్తామని చెప్పి జగన్ రోడ్ షోకు పిల్లలను తీసుకెళ్లారని, ఇస్తామన్న డబ్బులు ఇవ్వకుండా తప్పుడు కేసులు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారని సతీష్, మిగిలిన కుర్రాళ్ల బంధువులు ఆరోపిస్తున్నారు. పైగా -తమ పిల్లలు ఎక్కడున్నారో కూడా పోలీసులు చెప్పడం లేదన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎంపై రాయి దాడి జరిగిన సమయంలో తమవారు ఆ ప్రాంతంలో లేకపోయినా తమ పిల్లలను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు తీసుకెళ్లారని కుర్రాళ్ల బంధువులు చెప్తున్నారు. అక్రమంగా కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విడుదల చేయకపోతే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యలకు పాల్పడతామని హెచ్చరించడం.. కాలనీలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తోంది.

'గులకరాయి కథ' పక్కా డ్రామా అని తేలిపోవడంతో -వైసీపీని విపక్షాలు ఏకిపారేస్తున్నాయి. రోజుకో కొత్త ప్రశ్నను లేవనెత్తుతూ దుమ్ము దులపడమే కాకుండా -మరుగున పడిన 'కోడి కత్తి' డ్రామాను తెరపైకి తెస్తుండటంతో.. వైసీపీకి మింగుడుపడటం లేదు. 'జగన్ గులకరాయి డ్రామా ప్రజలకు

## ఏకిపారేస్తున్న విపక్షాలు!

తెలిసిపోయింది. సీఎంని గులకరాయితో ఎవరైనా చంపగలరా? నాడు కోడికత్తి డ్రామా ఆడారు. నేడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. దాడి జరిగిన రోజు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా వైసీపీ నేతలు రోడ్లపై ధర్నాలెలా చేస్తారు? చట్టం, రాజ్యాంగం అంటే వైసీపీ నేతలకు గౌరవం ఉండదా? వాళ్ల ధర్నా చేస్తుంటే విజయవాడ ఏసీపీ, సీఐ కళ్లప్పగించి చూస్తున్నారు. అలాంటి అధికారులకు ఎన్నికలు సక్రమంగా నిర్వహించే సామర్థ్యం ఉందా?' అంటూ విపక్షాలు దాడి చేస్తుండటంతో.. వైసీపీ సంకట స్థితిని ఎదుర్కొంటోంది.

# రాష్ట్రానికి ఈ ఎన్నికలు అత్యంత కీలకం




- చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి భవిష్యత్
- అరాచక పాలనను అంతమొందించి రాష్ట్రాన్ని కాపాడుకుంటాం
- టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం నేతల ఉద్ఘాటన

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ ఎన్నికలు కీలకమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్ అని, చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం తరపున తమ వంతు కృషి చేస్తామని టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం నేతలు అన్నారు. మంగళవారం నాడు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో 'విజన్ ఫర్ విక్టరీ' క్యాంపెయిన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎన్.ఆర్.ఐ టీడీపీ అమెరికా అధ్యక్షులు కోమటి జయరాం మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం మా వంతుగా సహకారం అందిస్తాం. ఇప్పటికే అన్ని దేశాల నుంచి 2వేల మంది ఎన్.ఆర్.ఐ లు రాష్ట్రానికి వచ్చారు. త్వరలో మరో 2 వేల మంది అమెరికా నుంచి వస్తారు. వీళ్లంతా ప్రతి నియోజ వర్గంలో సోషల్ మీడియా,ప్రచారం చేయటంతోపాటు, కూటమి అభ్యర్థులకు ఆర్థిక సహకారం అందిస్తారు. మేమంతా నేడు వివిధ దేశాల్లో ఉన్నామంటే దానికి కారణం చంద్రబాబునాయుడే. వైసీపీ ప్రభుత్వ వైఖరితో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది, మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

టీడీపీ ఎన్ఆర్ఐ నేత వేణుగోపాలరెడ్డి మాట్లాడు తూ... రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించాలి. మా రాయలసీమ వెనుకబడిన ప్రాంతం. 5 ఏళ్లలో రాయలసీమకు జగన్ చేసింది శూన్యం. సీమ అభివృద్ధి కావాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలి. అందుకే ప్రతి రోజు ఒక నియోజకవర్గాన్ని వెళ్లి స్థానిక పరిస్థితులు, ప్రజల కష్టాలు కూటమి అభ్యర్థుల దృష్టికి తీసుకెళ్లి..పార్టీ అధికారంలోకి వస్తే మేం ఏం చేస్తామో కూడా చెబుతున్నాం. పార్టీ కోసం పాటుపడే వేలాది మంది ఎన్ .ఆర్ ఐలకు ఈ కార్యక్రమం వారధిలా ఉపయోగపడుతుంది. జగన్ మోసాలను వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి టీడీపీ విజయానికి కృషి చేస్తామన్నారు.

సతీష్ వేమన మాట్లాడుతూ అమెరికాలో 20 లక్షల తెలుగువారు ఉన్నారంటే దీనికి కారణం చంద్రబాబే. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. వైసీపీ పాలనలో రాష్ట్రం ఎలా నష్టపోయిందో ప్రజలకు వివరిస్తాం. ఈ నెల రోజులు రాత్రింబవళ్లు కష్టపడి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తాం. చంద్రబాబు అరెస్ట్ సమయంలో 119 దేశాల్లో నిరసనలు తెలిపామన్నారు.

చందు గురుపాటి మాట్లాడుతూ... చంద్రబాబు విజన్ కి ప్రతి రూపాలం మేము. ఆయన వల్ల మేం ప్రతిఫలం పొందాం. కాబట్టి ఈ నెల రోజులు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తాం. చట్టసభల్లో ఎన్.ఆర్ ఐలకు చంద్రబాబు అవకాశం కల్పించారు. అలాంటి నాయకుడికి మేం అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.



### నేడు పెడన, మచిలీపట్నంలో
## చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): కృష్ణా జిల్లా పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభలు జరగనున్నాయి. చంద్రబాబు హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1.15కి విమానంలో బయలుదేరి 2.25కి గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడినుండి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.40కి పెడన చేరుకుంటారు. 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు పెడన బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలో మచిలీపట్నం చేరుకుని, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు పట్టణంలోని కోనేరు సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొని, సభ ముగిశాక రోడ్డు మార్గంలో ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## కందుకూరికి చంద్రబాబు నివాళులు

అమరావతి(చైతన్యరథం): ఆధునికాంధ్ర సమాజ పితామహుడు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నివాళులర్పించారు. సామాజిక దురాచారాల పై ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో చంద్రబాబు పోస్ట్ చేశారు. వ్యవస్థలో ప్రబలంగా ఉన్న అవినీతిని వీరేశలింగం పంతులు అనాడే ఎత్తిచూపారని గుర్తుచేశారు. మహిళల అభ్యున్నతికి బాటలు వేయడంలో టీడీపీకి ఆయనే స్ఫూర్తి అని... దాన్ని కొనసాగించేందుకు పునరంకితమవుదామన్నారు.

## 'నా' అన్నాడంటే నాశనమే

### జగన్‌పై మండిపడ్డ లోకేష్

అమరావతి (చైతన్యరథం): జగన్ ఎవరినైనా 'నా' అన్నాడంటే వారిని నాశనం చేస్తాడని అర్థమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అధికారమే పరమావధిగా సాగుతున్న జగనాసుర రక్తచరిత్రలో తన, మన అనే తేడా లేదు. సానుభూతితో సీఎం సీటు దక్కించుకోవాలని బాబాయ్‌ని లేపేశాడు. అదే సమయంలో కోడికత్తి డ్రామాతో దళితులను వేధించాడు. తీవ్రమైన ప్రజావ్యతిరేకతలో ఓటమి ఖాయమైపోవడంతో గులకరాయి డ్రామాకి బీసీ బిడ్డలను బలి చేయాలని చూస్తున్నాడు. జగన్ 'నా' అన్నాడంటే నాశనం చేసేస్తాడని అర్థం. నా ఎస్సీలు అన్నాడు, వందలాది మందిని బలిచ్చాడు. నా బీసీలు అన్నాడు, వేలమంది బలైపోయారు. ఈ జగన్ నాటకానికి జనమే చరమగీతం పాడుతారని లోకేష్ స్పష్టం చేశారు.

### చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై
## విచారణ మే7కు వాయిదా

న్యూఢిల్లీ: స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మే 7కు వాయిదా పడింది. మంగళవారం చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు విచారణను వాయిదా వేసింది.

### జగన్‌లో పెరిగిపోతున్న
# నైరాశ్యం, దిగజారుడుతనం

- భీమవరం సభలో అదే రోత మాటలు, వ్యక్తిగత దాడులు
- చెప్పిన అబద్ధాలనే వల్లె వేసిన ముఖ్యమంత్రి
- అభివృద్ధి శూన్యతను కప్పిపుచ్చుకునేందుకు నానాపాట్లు
- చంద్రబాబు బ్రాండ్‌ను దెబ్బతీయడానికి అగచాట్లు



అమరావతి,చైతన్యరథం:త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ కూటమి విజయం ఖాయమని మరింత స్పష్టంగా తెలుస్తుండడంతో సిఎం జగన్‌రెడ్డిలో రోజురోజుకూ నైరాశ్యం, దిగజారుడుతనం పెరిగిపోతోంది. మంగళవారం నాడు భీమవరంలో జరిగిన సిద్ధం సభలో జగన్ ప్రసంగించిన తీరు చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమౌతోంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఏర్పాటు తర్వాత జగన్ రెడ్డిలో కల్గిన బెరుకు, భయం ఇప్పుడు మరింతగా పెరిగింది. దీంతో గత ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అడగడం మానేసి ఎన్డీయే నేతలైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దాడులకు దిగుతున్నాడు. గతంలో మాట్లాడినట్లే మళ్లీ మళ్లీ రోత మాటలు మాట్లాడుతూ తన స్థాయిని మరింత దిగజార్చుకుంటున్నాడు.

**రోత మాటలు, వ్యక్తిగత దాడులు**

భీమవరం సభలో జగన్‌రెడ్డి మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ మూడు, నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, దీనిపై ఆయన్ను ప్రశ్నిస్తే ఊగిపోతారని, ఈ విధంగా అందరూ అన్ని అన్ని పెళ్లిళ్లు చేసుకుంటే రాష్ట్రంలో ఆడవాళ్ల పరిస్థితి ఏం కావాలంటూ నైతికంగా అధఃపాతాళానికి దిగజారుతూ మాట్లాడారు. తానుచేసిన అభివృద్ధి పైన గానీ, ప్రతిపక్షాల విధానాలపైన గానీ మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగాడు. తాను చేసింది ఏమీ లేదని జగన్‌రెడ్డికి తెలుసు కాబట్టే, వాటి ఆధారంగా ఓట్లు అడగలేమని గమనించే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడు. జగన్‌రెడ్డి తాత రాజారెడ్డి కూడా రెండు పెళ్లిళ్లు చేసుకున్నాడు. మరి జగన్‌రెడ్డి ఏనాడైనా తన తాత రాజారెడ్డిని రెండు పెళ్లిళ్లు ఎందుకు చేసుకున్నావని ప్రశ్నించాడా? ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దాడులకు దిగవచ్చా? రెండు పెళ్లిళ్లు, మూడు పెళ్లిళ్లూ అంటూ రోత మాటలు మాట్లాడవచ్చా? మరీ నీచ స్థాయి కి దిగజారి బజారు మాటలు మాట్లాడవచ్చా? రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఏర్పాటు తర్వాత జగన్‌లో భయం, బెరకు పెరిగినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆ భయంలోనుంచే ఈ విధమైన రోత మాటలు వస్తున్నాయి.

**అభివృద్ధి లేమిపై జగన్‌కు తగిలిన ప్రజల సెగ**

ఎక్కడ మాట్లాడినా తన బటన్ నొక్కుడు గురించే మాట్లాడే జగన్‌రెడ్డి భీమవరం సభలో మాత్రం అభివృద్ధిపై కూడా మాట్లాడాడు. తన ఐదేళ్ల పాలనలో టార్చ్ వేసి వెతికినా గానీ ఎక్కడా అభివృద్ధి అనేది కనపడదు. దీనిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధిలో రాష్ట్రం వెనక్కి పోయిందని, తమ పిల్లల భవిష్యత్‌కు ప్రమాదం ఏర్పడిందని ప్రజలు భావిస్తున్నారు. చంద్రబాబును సంక్షేమానికి, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ప్రజలు గుర్తించారు. తమకు అన్ని రకాలుగా ప్రయోజనం జరగలాంటే చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయానికి వచ్చారు. ఈ విషయాన్ని ఆలస్యంగా గ్రహించిన జగన్‌రెడ్డి ప్రస్తుతం గేర్ మార్చాడు. తాను ఎంతో అభివృద్ధి చేసినట్లు పచ్చి అబద్ధాలను చెబుతున్నాడు. అతి తక్కువ కాలంలో 17మెడికల్ కాలేజీలను నిర్మించినట్లు అబద్ధాలను వల్లె వేశాడు. ఈ 17ఆసుపత్రుల్లో ఐదు ఆసుపత్రుల్లో మాత్రమే కొంతమేరకు పనులు జరిగాయి. 12 ఆసుపత్రులకు సంబంధించి పనులుఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. మరోవైపు లక్షల కొద్ది పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు మరో అబద్ధం చెప్పాడు. నిజంగా అన్ని పెట్టుబడులు వచ్చి పరిశ్రమలు ఏర్పాటు అయితే నిరుద్యోగంలో రాష్ట్రం దేశం లోనే మొదటి స్థానంలో ఎందుకుం టుంది? రాష్ట్రంలోని యువత ఉపాధి అవకాశాలు లేక గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి ఎందుకు కునారిల్లిపోతున్నారు?

**చంద్రబాబు ఇమేజీను దెబ్బతీసే ప్రయత్నం**

అభివృద్ధి సాధనలో ప్రజల దృష్టిలో సున్నా మార్కులు తెచ్చుకున్న జగన్‌రెడ్డి.. ఆ విషయంలో బ్రాండ్ అంబాడిసర్‌గా ఉన్న చంద్రబాబును బద్నాం చేసేందుకు, ఆయన ఇమేజ్‌ను దెబ్బ తీసేందుకు భీమవరం సభను వేదికగా చేసుకున్నాడు. చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమీ లేదంటూ విష ప్రచారం మొదలు పెట్టాడు. విభజన గాయాల పాలైన నవ్యాంధ్రను అభివృద్ధిలో పరుగులుపెట్టించేందుకు చంద్రబాబు ఆహోరాత్రులు కష్టపడిన విషయాన్ని జగన్‌రెడ్డి మర్చిపోయాడు. చంద్రబాబు తన అనుభవన్నంతా రగరించి అనేక కంపెనీలతో మాట్లాడి నిరంతరం ఫాలోఅప్ చేసి కియా లాంటి ఎన్నో ప్రతిష్టాత్మక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడాన్ని జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే గుర్తించలేకపోయాడు. వివిధ అంతర్జాతీయ సంస్థలను సంప్రదించి అద్భుతమైన డిజైన్లను రూపొందించి ప్రపంచ ప్రఖ్యాతి పొందేలా రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు రాత్రింబవళ్లు పడిన కష్టాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశాడు. అదే అమరావతి రాజధానిని ముందుకు సాగనీవ్వకుండా జగన్‌రెడ్డి నిర్వీర్యం చేసి ఈనాడు తానేదో అభివృద్ధి చేసినట్లు అబద్ధాలను వల్లె వేస్తున్నాడు. నిరంతరం సమీక్షలు చేస్తూ పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు పరుగులు పెట్టిస్తే జగన్‌రెడ్డి మాత్రం ఆ విషయాన్ని ఉద్దేశ్యపూర్వకంగా దాచిపెట్టి రెండేళ్లలో పూర్తవ్వాల్సిన పోలవరాన్ని తన హాయంలో పూర్తిగా నాశనం చేశాడు. ఓడిపోతున్నానని కచ్చితమైన భావనలోకి వచ్చిన జగన్‌రెడ్డిలో నైరాశ్యం, దిగజారుడుతనం పెరగడంతోనే చంద్రబాబుపై ఇలాంటి అసంబద్ధపు, అసత్య ప్రచారాలను చేస్తున్నాడు. జగన్‌రెడ్డి అబద్ధాలు చెప్పినంత మాత్రన గ్రహించలేని అమాయకులేం కాదు ప్రజలు. మరోసారి మోస పోవడానికి వారు సిద్ధంగా లేరు. ఈసారి ఎన్నికల్లో జగన్‌రెడ్డిని ఓడించి ఇంటికి పంపించడం ఖాయం.

# కూటమిదే ప్రభంజనం

- ఎన్డీఏకు 20 లోక్‌సభ సీట్లు, 47 శాతం ఓట్లు
- వైసీపీకి 5 సీట్లు, 40 శాతం ఓట్లు
- ఏబీపీ - సీఓటర్ సర్వేలో వెల్లడి




అమరావతి: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలం రోజు రోజుకు పెరుగుతోంది. వైసీపీపై వ్యతిరేకత అంతకంతకూ పెరుగుతోందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. అత్యంత కచ్చితంగా సర్వేలు, ఒపీనియన్ పోల్స్ వెల్లడిస్తుందని పేరున్న ఏబీపీ - సీఓటర్ ఎన్నికలకు ముందు నిర్వహించిన ఫైనల్ ఓపీనియన్ పోల్‌లో ఏపీలోని మొత్తం ఇరవై ఐదు స్థానాల్లో ఇరవై స్థానాలు టీడీపీ కూటమి గెల్చుకుంటుందని తేల్చింది. వైఎస్ఆర్‌సీపీ ఐదు స్థానాలకే పరి మితం కానుంది. గత ఒపీనియన్ పోల్ ప్రకా రం.. వైసీపీకి ఏడు సీట్లు వచ్చేవి. కానీ గత నెల రోజుల్లో మారిన పరిస్థితులతో వైసీపీకి మరో రెండు సీట్లు కోత పడ్డాయి. ఎన్నికల నాటికి వైసీపీ పరిస్థితి మరింతగా దిగజారే అవకాశాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో 22 లోక్‌సభ సీట్లను గెలుచుకున్న వైఎస్ఆర్‌సీపీ ఘోరమైన పాలనతో ప్రజల్ని వంచించింది. అందుకే ఓటర్లు కోలుకోలేనంత షాక్ ఇవ్వ బోతున్నారు. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్న సమయంలో విపక్షాలన్నీ ఏకమవడం.. అదే సమయంలో వైసీపీ అనుకూల ఓట్లు చీలిపోవ డం కారణంగా ఆ పార్టీ దారుణంగా నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక గత ఎన్నికల్లో 49 శాతానికిపైగా ఓట్లు తెచ్చుకున్న వైఎస్ఆర్ సీపీ పదిశాతం ఓట్ల వరకూ కోల్పోయినట్లుగా ఏబీపీ న్యూస్ - సీఓటర్ ఒపీనియన్ పోల్ తేల్చింది. ఈ సారి వైసీపీకి 40 శాతం ఓట్లు, ఎన్డీఏ కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని సర్వేలో వెల్లడయింది.

మొత్తంగా ఏబీపీ న్యూస్-సీఓటర్ ఒపీని యన్ పోల్ పూర్తిగా లోక్‌సభ ఎన్నికల దృష్టి తోనే నిర్వహించారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల నిష్పత్తిలోనే అసెంబ్లీ ఫలితాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా. ఆ లెక్కన వైసీపీకి పాతిక నుంచి 30 మాత్రమే అసెంబ్లీ సీట్లు వచ్చే అవకాశం ఉంది.

చైతన్యరథం



ఎమ్మిగనూరులో బాలకృష్ణ సభకు పోటెత్తిన అభిమానులు



# జగన్‌కి ఓటేస్తే.. దొంగ చేతికి తాళమిచ్చినట్టే!

## ఎమ్మిగనూరులో బాలకృష్ణ వ్యంగ్యాస్త్రాలు

ఎమ్మిగనూరు: వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి మరోసారి ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్లేనని టీడీపీ అగ్రనాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే.. జనం అన్నీ వదులుకొని రాష్ట్రం విడిచి పెట్టి పోవాల్సిందేనన్నారు. కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరులో మంగళవారం నాడు స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా బాలకృష్ణ రోడ్డు షో నిర్వహించారు. అనంతరం శివసర్కిల్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. లెజెండ్ సినిమా 400 రోజులు ప్రదర్శించి దేశ చరిత్రలో ఎమ్మిగనూరు నిలిచిపోయిందని కొనియాడారు. చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా తామేనని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రాయలసీమకు నీళ్లిచ్చిన అపర భగీరథుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలిపారు. వైసీపీ పాలనలో ప్రపంచ పటంలో ఏపీ తుడిచి పెట్టుకు పోయే పరిస్థితికి తెచ్చారని విరుచుకుపడ్డారు. జగన్ అరాచకాలు ఇక చెల్లవు... కాస్కో జగన్ అని బాలకృష్ణ సవాల్ విసిరారు. జగన్ నవరత్నాల పేరుతో ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. ఎమ్మిగనూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పేదరాలని జగన్ అంటున్నారని ఎద్దేవా చేశారు. బుట్టా రేణుక అంత పేదరాలైతే ఆమె రూ. 360 కోట్లు అప్పులు చెల్లించాలని ఎల్ఐసీ ఫైనాన్స్ సంస్థ ఆమె ఆస్తుల వేలం ప్రకటన ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. పేదరాలు డబ్బుల సంచులతో వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఎద్దేవా చేశారు. జగన్‌ను, బుట్టా రేణుకను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే వాళ్లు కోట్లకు పడగలెత్తుతారు. జనం బికారులుగా మారతారన్నారు. ఎన్డీఏ కూటమిని ఎదుర్కొనే సత్తా వైసీపీకి లేదని ఉద్ఘాటించారు. ఎమ్మిగనూరులో చేనేత కార్మికుడు 2 సెంట్ల భూమి కోసం ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ బాలిక హజీరాను వైసీపీ మూకలు అత్యాచారం చేసి చంపేశారని ధ్వజమెత్తారు. ఎమ్మిగనూరులో టీడీపీ హయాంలో టెక్స్‌టైల్ పార్క్‌కి 100 ఎకరాలు కేటాయిస్తే.. వైసీపీ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిందని దుయ్యబట్టారు. పసుపు జెండా కదిలితే తాడేపల్లిలో జగన్ గుండెల్లో అదురుతోందన్నారు. ఓటుతో జగన్‌కు అపజయం రుచి చూపించాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు.

**రాయలసీమకు నీళ్లిచ్చిన అపర భగీరథుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు. వైసీపీ పాలనతో ప్రపంచ పటంలో ఏపీ తుడిచి పెట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. ఎమ్మిగనూరులో టీడీపీ హయాంలో టెక్స్‌టైల్ పార్క్‌కి 100 ఎకరాలు కేటాయిస్తే.. వైసీపీ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది. జగన్ అరాచకాలు ఇక చెల్లవు. కాస్కో జగన్.**



## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న

# అధికారులు, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి

- సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు
- కొంతమంది అధికారులు ఐఏఎస్, ఐపీఎస్ ప్రతిష్ట దిగజారుస్తున్నారు
- వాలంటీర్లను వైసీపీ నేతలు బానిసల్లా చూస్తున్నారు
- జగన్ గులకరాయి డ్రామా ప్రజలకు తెలిసిపోయింది: వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలువురు అధికారులు, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) ముకేష్‌కుమార్ మీనాకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఇంకా కొంతమంది అధికారులు జగన్ సేవలోనే తరిస్తున్నారన్నారు.

ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థకు ఒకప్పుడు సమాజంలో గౌరవం ఉండేది. కానీ నేడు కొంతమంది అధికారుల వల్ల ఆ వ్యవస్థ ప్రతిష్ట దిగ జారుతోంది. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్. జగన్ దగ్గర మోకాళ్లపై కూర్చుని మాట్లాడతారు. ఆయన ఎన్నికల సమయంలో విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని అడ్డుకుంది. మళ్లీ ఈ నెల 23న విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహిస్తారంట. ఈ సమయంలో విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఏంటి? విద్యార్థుల తల్లితండ్రులకు వైసీపీకి ఓటేయమని ప్రవీణ్ ప్రకాశ్ చెబుతారా? మరి లేకుంటే సమావేశం దేనికి నిర్వహిస్తున్నారని వర్ల ప్రశ్నించారు.

మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు, కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాలంటీర్లతో సమావేశం నిర్వహించి వారందరినీ రాజీనామా చేయమంటున్నారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రజలకు సేవ చేసేందుకు కాకుండా పార్టీకి సేవ చేసేందుకే పెట్టారని వైసీపీ నేతలే చెబుతున్నారు. వాలంటీర్లను వైసీపీ నేతలు బానిసల్లా చూస్తున్నారు. వాలంటీర్లకు ఆత్మగౌరవం ఉండదా అని వర్ల నిలదీశారు.

### జగన్ నాటకాలు జనానికి తెలిసిపోయాయి

జగన్ గులకరాయి డ్రామా ప్రజలకు తెలిసిపోయింది, సీఎంని గులకరాయితో ఎవరైనా చంపగలరా? నాడు కోడికత్తి డ్రామా ఆడారు, నేడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. దాడి జరిగిన రోజు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా వైసీపీ నేతలు రోడ్లపై ధర్నాలు ఎలా చేస్తారు? చట్టం, రాజ్యాంగం అంటే వైసీపీ నేతలకు గౌరవం ఉండదా? వాళ్లు ధర్నా చేస్తుంటే విజయవాడ ఏసీపీ, సీఐ కళ్లప్పగించి చూస్తున్నారు. అలాంటి అధికారులకు ఎన్నికలు సక్రమంగా నిర్వహించే సామర్థ్యం ఉందా? వారిని ఎన్నికల విధుల నుంచి తొలగించాలని సీఈవోను కోరాం. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. జగన్ పై రాయి ఎవరూ విసరలేదు, గజమాలకు ఉన్న వెదురుబొంగులు తగిలి ఆయనకు గాయమైంది. కానీ ఎవరో రాయి విసిరి ఆయనపై హత్యయత్నానికి పాల్పడ్డట్టుగా సృష్టించి ప్రజల్లో సానుభూతి కోసం నాటకాలాడుతున్నారు. జగన్ డ్రామాలన్నీ ప్రజలకు తెలిసిపోయాయి. జగన్ ఇకనైనా మాయామశ్చీంద్రుడులా వ్యవహరించడం మానుకోవాలని వర్ల రామయ్య హితవు పలికారు. ఈసీని కలిసిన వారిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్,మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

# బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ ఔట్

### - వాసుదేవరెడ్డిని బదిలీ చేసిన ఈసీ




అమరావతి: అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న మరో ఉన్నతాధికారిపై ఎన్నికల సంఘం వేటు వేసింది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ డీ వాసుదేవరెడ్డిని బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. వాసుదేవరెడ్డిని తక్షణం విధుల నుంచి తొలగించాలని, ఎన్నికల విధులు అప్పగించొద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రత్యామ్నాయంగా ముగ్గురు ఐఏఎస్‌ల పేర్లతో జాబితా ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

మంగళవారం రాత్రి 8గంటల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఓటర్లకు మద్యం పంపిణీ చేసేందుకు వైసీపీ నేతలు ఇప్పటికే పెద్ద ఎత్తున నిల్వలు పెట్టుకుంటున్నారని, వారికి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తున్నాయని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇటీవల ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిని వెంటనే బదిలీ చేయాలని ఆయన ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం స్పందించినట్టు సమాచారం.

# సలహాదారులకూ కోడ్ వర్తిస్తుంది

### - ఆదేశాలు జారీ చేసిన ఈసీ

అమరావతి: ప్రభుత్వ సలహాదారులకు సైతం ఎన్నికల కోడ్ వర్తిస్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ప్రభుత్వ జీతభత్యాలు పొందుతున్న 40 మందికి కోడ్ వర్తిస్తుందని తేల్చి చెప్పింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారులు రాజకీయ కార్యకలాపాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారంటూ ఈసీకి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వెళ్లాయి. నిర్దేశించిన విధులకు బదులుగా రాజకీయ జోక్యం చేసుకుంటున్నట్లు ఫిర్యాదుల్లో తెలిపారు. వీటిని పరిశీలించిన ఎన్నికల సంఘం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సకలశాఖల మంత్రిగా పేరుపడి, ప్రతి విషయంపైనా మీడియా ముందుకొచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడే సజ్జల రామకృష్ణారెడ్డి నోటికి తాళం పడుతుందేమో చూడాలి.

## ద్వాక్రా సంఘాలను

# ప్రభావితం చేసే నిర్ణయాలు వద్దు

### - జగన్ సర్కార్‌కు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు




అమరావతి: జగన్ సర్కారుకు ఎన్నికల కమిషన్ మరో షాక్ ఇచ్చింది. స్వయం సహాయక బృందాలను (డ్వాక్రా గ్రూపులు) ప్రభావితం చేసే కార్యక్రమాలు నిర్వహించకూడదని సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. సిద్ధం సభలకు స్వయం సహాయక గ్రూపు సభ్యుల ద్వారా జనసమీకరణ చేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. దీంతో ద్వాక్రా సంఘాలను ప్రభావితం చేసేలా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పంచాయతీరాజ్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల అధికారులను సీఈఓ మీనా ఆదేశించారు.

ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని సూచించారు. ఇక మీదట అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వయం సహాయక బృందాల సభ్యులను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించకూడదని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నంత వరకూ స్వయం సహాయక బృందాల సభ్యులను వ్యక్తిగతంగా, సమష్టిగా, రాజకీయ కోణంలో ప్రభావితం చేయొద్దని ఆదేశించారు. సమీకరణ, అవగాహన, సర్వే , ఇతర కార్యకలాపాలు నిర్వహించకూడదని ఆదేశించారు. ఈ నిబంధనల అమలు విషయంలో సెర్ప్ సీఈఓ, మెప్మా మిషన్ డైరెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని సీఈఓ ఆదేశించారు.

# జనసేనకే గ్లాసు గుర్తు

**నిర్ధారించిన హైకోర్టు**

అమరావతి: ఎన్నికల ముందు జనసేనకు భారీ ఉరట లభించింది. అ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన గాజు గ్లాసు గుర్తును మంగళవారం ఏపీ హైకోర్టు కూడా నిర్ధారించింది. దీంతో ఇప్పటి వరకు డోలాయమానంలో పడిన జనసేన ఊపిరి పీల్చుకున్నట్టయింది. జనసేన పార్టీ ఎన్నికల గుర్తయిన గాజు గ్లాసును తమకు కేటాయించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్‌పీసీ) కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. అయితే.. ముందుగా వచ్చిన వారికి ముందుగానే గుర్తును కేటాయిస్తామన్న కేంద్ర ఎన్నికల సంఘం.. దీనిని జనసేనకు కేటాయిస్తున్నట్టు పేర్కొంది. దీనిపై ఆర్‌పీసీ.. హైకోర్టును ఆశ్రయించింది. ఈక్రమంలో పిటిషనర్ తరఫున న్యాయవాది ఎంపీ రాజారామ్ వాదనలు వినిపించారు. ఈసీ నిబంధనలకు విరుద్ధంగా జనసేనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించిందన్నారు.

జనసేన తరఫున సీనియర్ న్యాయవాది వేణుగోపాలరావు వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారమే గుర్తు కేటాయింపు జరిగిందన్నారు. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్, న్యాయవాది శివదర్శిన్ వాదనలు వినిపిస్తూ.. 'జనసేన' ముందుగా దరఖాస్తు చేసుకుందని తెలిపారు. అసెంబ్లీ కాలపరిమితి ముగియడానికి ఆరు నెలల ముందు ఫ్రీ సింబల్ గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇలా చూస్తే.. గత డిసెంబరు 12న తాము దరఖాస్తుల ఆహ్వానాన్ని ప్రారంభించగా అదేరోజు జనసేన దరఖాస్తు చేసిందన్నారు. పిటిషనర్ పార్టీ (రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్) డిసెంబరు 20న దరఖాస్తు చేయగా అది 26న అందిందన్నారు. దీనిపై వాదనలు పూర్తయిన నేపథ్యంలో




ఈ నెల 5న తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. తాజాగా తీర్పును వెలువరించింది. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. గాజు గ్లాసు గుర్తును జనసేనకే కేటాయిస్తూ. .కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు సమర్థించింది. దీంతో జనసేన ప్రస్తుత ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే పోటీ చేసేందుకు మార్గం సుగమమయింది

# ప్రజా గెలుపు కోసం ఎన్నికల క్షేత్రంలోకి టీడీపీ ప్రవాసాంధ్రులు





- రాష్ట్ర హితం కోసం చంద్రబాబును గెలుపే లక్ష్యం
- ఇప్పటికే ప్రచారంలోకి దిగిన 1500 మంది ప్రవాసాంధ్రులు
- నెల రోజుల ముందే స్వస్థలాలకు
- స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని నేతల పిలుపు

అమరావతి, చైతన్యరథం: గత ఐదేళ్ల పాలనలో అంధకారంలోకి వెళ్లిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి గాడిలో పెట్టడానికి చంద్రబాబును తిరిగి సీఎంను చేయడమనే లక్ష్యం కోసం టీడీపీ ఎన్ఆర్ఐలు నడుం బిగించారు. ఎన్నికల క్షేత్రంలోకి దూకేందుకు ఇప్పటికే దాదాపు 1500 మంది ఎన్ఆర్ఐలు 125 దేశాల నుండి తమ స్వస్థలాలకు చేరుకున్నారు. వీరందరూ రానున్న ఎన్నికల్లో ఎలా పనిచేయాలి, ఎన్డీయే అభ్యర్థుల విజయం కోసం ఎలా కృషి చేయాలి, ఓటర్లను ఎలా ప్రభావితం చేయాలనే అంశాలపై టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం మంగళవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఎన్ఆర్ఐ ఏపీ మీట్ నిర్వహించింది. ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధ్యక్షుడు వేమూరి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గల్ఫ్ ప్రాంత కమిటీ అధ్యక్షుడు రవి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దించాలని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలనే దృఢమైన పట్టుదలతో ఉన్నారని అన్నారు. ఎన్ఆర్ఐలలో కూడా అదే పట్టుదల కనిపిస్తోందని, అందుకే ఏ ఎన్నికల్లోనూ లేని విధంగా నెల రోజుల ముందే దాదాపు 1500 మంది ఎన్ఆర్ఐలు రాష్ట్రానికి వచ్చి ఎన్డీయే అభ్యర్థుల విజయం కోసం కృషి చేయడానికి ముందుకు రావడం సామాన్య విషయం కాదన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు బ్రిటీష్ పాలన కన్నా అన్యాయంగా ఉన్నాయన్నారు. సహజవనరుల లూటీ జరుగుతోందని, ప్రయివేట్ ఆస్తులను కూడా రక్షణ లేకుండా పోయిందని, ఈ పరిస్థితిని మార్చాలంటే చంద్రబాబును మళ్లీ సీఎం చేయడం ఒక్కటే మార్గమని అన్నారు. చంద్రబాబు పాలనా కాలంలో ఎన్ఆర్ఐలతోపాటు రాష్ట్రంలోని ప్రజలందరి ఆస్తుల విలువ పెరిగిందని, ఈ కానీ జగన్‌రెడ్డి పాలనలో ఆయన స్వంత వ్యాపారాలు తప్ప ప్రజల ఆస్తుల విలువలు తరిగిపోయాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఎన్నికల యుద్ధంలో గెలవాలంటే ముందుగా ప్రచార యుద్ధంలో గెలవాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో పార్టీ భావజాలాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలని, ఆ పని ఎన్ఆర్ఐలు సమర్థవంతంగా చేయగలరని అన్నారు. భవిష్యత్ కాలంలో ఎన్ఆర్ఐల ఆస్తులకు రక్షణ కావాలన్నా జగన్‌ను ఓడించాల్సిందే అన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు అద్భుతంగా పనిచేసి టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని చెప్పారు. ఒక్క ఓటుతోనే ఎన్నికల ఫలితాలు మారిన ఘటనలు చరిత్రలో ఉన్నాయని, కాబట్టి ఎన్ఆర్ఐలు ఓటర్లను ప్రభావితం చేయడం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ యుఎస్ఏ నేత శేషుబాబు మాట్లాడుతూ ఎన్ఆర్ఐలు గట్టిగా పని చేసి 15 నుండి 20 నియోజకవర్గాల ఫలితాన్ని ప్రభావితం చేయాలని అన్నారు. ఎన్ఆర్ఐలు యువతను ఆకట్టుకునే పనిలో కృషిచేయాలని, టీడీపీ అధికారంలోకి వస్తే వారికి ఏవిధంగా మంచి జరుగుతుందో వివరించి చెప్పాలని అన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ అమెరికా విభాగం నేత కోమటి జయరామ్ మాట్లాడుతూ ఒక్కో ఎన్ఆర్ఐ పది వైసీపీ కుటుంబాలను మార్చగలినా పెద్ద ఫలితముంటుందని అన్నారు. ఎన్ఆర్ఐలంతా ఫోకస్‌డ్‌గా పని చేసి ఒక్కో నియోజకవర్గంలో వెయ్యి ఓట్లను మార్చగలిగినా చాలునన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల క్షేత్రంలో ప్రత్యక్షంగా పనిచేసేందుకు ముందుకు వచ్చిన ఎన్ఆర్ఐలకు మూడు ఆప్షన్లు ఇచ్చినట్లు చెప్పారు. వారి స్వంతనియోజకవర్గంలో పనిచేయవచ్చునని లేదా సంప్రదాయంగా టీడీపీ బలహీనంగా ఉన్న రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో అయిన పని చేయవచ్చునని, అదీ కాకుంటే కొన్ని కీలకమైన నియోజకవర్గాల్లో పని చేయవచ్చునని అన్నారు. ఎవరు ఎక్కడ పని చేయదలుచుకుంటే అక్కడ వారికి ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అన్ని రకాలుగా సహకరిస్తుందని చెప్పారు.

### మీ సంతృప్తి కోసం పని చేయండి: బాపట్ల ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్



ఎన్నో నైపుణ్యాలు కల్గిన, అనుభవం ఉన్న ఎన్ఆర్ఐలకు ఎవరి నుండో ప్రశంసలు అవసరం లేదని, తాము ఎంత మేరకు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయడం కోసం పని చేశామని స్వంతంగా అంచనా వేసుకుంటే సరిపోతుందని బాపట్ల ఎన్డీయే ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎన్నికలకు తక్కువ కాలం ఉండడంతో ఎన్ఆర్ఐలు కేంద్రీకరించి పని చేయాలని, ఒక బూత్‌నో, ఒక క్లస్టర్‌నో ఎంచుకొని ఫలితాలు వచ్చేలా కష్టపడాలని సూచించారు. చంద్రబాబు విజన్, కష్టపడే తత్వం కారణంగా హైదరాబాద్‌లో 20 ఏళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రత్యక్షంగా ఐదు లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా 25 లక్షల మందికి ఉపాధి లభించిందని చెప్పారు. అదే చంద్రబాబు తిరిగి సిఎం అయితే హైదరాబాద్ లాంటి అభివృద్ధిని ఏపీలో పదేళ్లలోనే సాధించవచ్చునని అన్నారు. ఎన్నికల క్షేత్రంలోకి దిగుతున్న ఎన్ఆర్ఐలు ముఖ్యంగా ప్రజలకు వారి పిల్లల భవిష్యత్ కోసం చంద్రబాబు మళ్లీ సిఎం కావడం ఎలా అవసరమో వివరించాలన్నారు.

### బీపీఎల్ కుటుంబాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎమ్మెల్సీ అశోక్ బాబు



ఎన్నికల్లో పనిచేయాలని ఎన్ఆర్ఐలు ముందుకు రావడం అభినందనీయమని, అయితే ఎన్నికల పనిలో సోషల్ ఇంజనీరింగ్ చాలా ముఖ్యమని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. పేదరికంలో ఉన్న కటుంబాల(బీపీఎల్)పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. జగన్‌రెడ్డి విధానాల కారణంగా ఈ విభాగంలోని ప్రజలకు కూడా నష్టం జరిగినప్పటికీ తమకు డబ్బులు ఇంటికి వస్తున్నాయి కదా అనే భ్రమల్లో ముఖ్యంగా మహిళలు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ఇటువంటి భ్రమల్లో ఉన్న బీపీఎల్ కుటుంబాలను ఎన్ఆర్ఐలు మార్చగలిగితే పెద్ద విజయం సాధించినట్లేనని అన్నారు. ఎన్ఆర్ఐలు అన్ని నియోజకవర్గాల్లోకి వెళ్లి ప్రచారం చేస్తామనేది కాకుండా వారు ప్రభావితం చేయగలిగిన వారి స్వస్థలాల్లో పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అశోక్ బాబు అన్నారు.

---

## శిరోముండనం కేసులో శిక్ష పడిన..

# తోట త్రిమూర్తులను వైసీపీ నుంచి బహిష్కరించాలి

- టీడీపీ నేత జవహర్ డిమాండ్
- జగన్ పాలనలో దళితులపై పెరిగిన దాడులు
- దళితుల హత్యలన్నీ జగన్ సర్కార్ హత్యలే
- ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది



అమరావతి(చైతన్యరథం): జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిగాయని.. రాష్ట్రంలో జరిగిన హత్యలన్నీ సర్కార్ హత్యలే అని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. దళితులపై ఏమాత్రం గౌరవం ఉన్నా.. శిరోముండనం కేసులో 18 నెలలు శిక్ష పడిన తోట త్రిమూర్తులను జగన్ రెడ్డి వెంటనే బహిష్కరించాలన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్రిమూర్తులు లాంటి నాయకులకు టికెట్ ఇస్తే దళితుల మాన ప్రాణాలకు రక్షణ ఉండదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంపై జగన్ కు ఏమాత్రం గౌరవం ఉన్నా తోట త్రిమూర్తులను వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో 185 మంది దళితులపై హత్యలు, అత్యాచారాలు జరిగాయి. బీహార్ కంటే దారుణంగా రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగాయి.

పోలీస్ స్టేషన్‌లోనే దళిత యువకుడు వరప్రసాద్‌కు శిరోముండనం చేయడం దేశంలోనే సంచలనాత్మకమైన విషయం. 18 నెలలు జైలు శిక్ష పడిన తోట త్రిమూర్తులను పార్టీలో కొనసాగిస్తే శిరోముండనాన్ని జగనే ప్రోత్సహిస్తున్నట్లు అవుతుంది. మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను నడి రోడ్డుపై బట్టలు లేకుండా తిప్పారు. డాక్టర్ అనితను వైసీపీ నేతలు ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకోలేదు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన అనంత బాబుకు జగన్ లైసెన్స్ ఇచ్చాడు. డాక్టర్ అచ్చెన్న హత్య, నెల్లూరు నారాయణ ఆత్మహత్య, కావలి కరుణాకర్ ఆత్మహత్య, దోమతోట విక్రమ్ హత్య వీటన్నింటిని జగన్ సర్కార్ చేసిన హత్యలు గానే భావించాలి. దళితుల హత్యలన్నీ జగన్ ప్రభుత్వ హత్యలే ఇలాటి రాక్షస పాలనలో దళితులకు రక్షణ లేదని జవహర్ అన్నారు.

### జగన్‌కు రాజ్యంగంపై గౌరవం లేదు

కడప జిల్లాలో దళిత మహిళ నాగమ్మ హత్య ను ఖండించడానికి వెళితే టీడీపీ నాయకులు అనిత, ఎమ్ఎస్ రాజుపై అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. అంబేద్కర్ రాజ్యాంగంపై జగన్ కు అసలు గౌరవం లేదు. అంబేద్కర్ విదేశీ విద్యను జగన్ విదేశీ విద్యగా మార్చాడు. జగన్ సంక్షేమాన్ని మరచి హత్యలను ప్రోత్సహించాడు. పేరుకు మాదిగ, మాల, రెల్లి, కార్పొరేషన్లు పెట్టి ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదు. దళితుల పిల్లల అందాల్సిన లబ్ధిని అందకుండా చేశాడు. దళితులకు జగన్ కంస మామ. లిడ్ క్యాప్ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించి అన్యాయం చేశాడు. దళితుల ఎదుగుదలను అడ్డుకుని.. దళితులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టాడని జవహర్ మండిపడ్డారు.

### దళితులను అణచివేయడమే జగన్ లక్ష్యం

జగన్‌రెడ్డిని నమ్మి దళితులు మోసపోవద్దు. జగన్ లక్ష్యం దళితులను అణిచివేయమే. శిరోముండనం కేసులో శిక్ష పడిన త్రిమూర్తులును బహిష్కరిస్తే తప్పా జగన్‌ను నమ్మే పరిస్థితి లేదు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో దళితులపై అధిక దాడులు జరిగాయి. దళితులపై దాడులు చేయడానికే త్రిమూర్తులు లాంటి వ్యక్తులను పార్టీలో ఉంచారు. జగన్ అనే వ్యక్తి దళిత వ్యతిరేకి. మలుపు పథకం పోయింది. ముందడుగు పథకం పోయింది. ఇలాంటి అనేక పథకాలు రద్దు చేశారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసి దళితులకు జగన్ తీవ్ర అన్యాయం చేశాడు. దళితుల విశ్వసనీయతను జగన్ కోల్పోయాడు.. దళితులకు తీవ్ర అన్యాయం చేసిన జగన్‌కు తప్పకుండా వచ్చే ఎన్నికల్లో ఆ వర్గాలు బుద్ధి చెబుతాయని జవహర్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

# జగన్ గులకరాయి కథ అడ్డం తిరిగింది

- పోలీసులు మరో అమాయకుడిని బలిచేయొద్దు
- ఇద్దరికి తగిలిన రాయి ఎలా మాయమయింది
- జగన్ నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వ్యంగ్యాస్త్రాలు



అమరావతి (చైతన్యరథం): జగన్ గులకరాయి కథ అడ్డం తిరిగిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎద్దేవాచేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ సృష్టించిన డ్రామావారికే ఎదురుతిరిగిందన్నారు. జగన్ అడే డ్రామా పూర్తవక ముందే ఎదురుతిరిగి, అందులోని నటులు అభాసుపాలయ్యారు. ఒకే రాయి ఇద్దరికి తగిలి, కింద పడకుండా మాయ మవడం ఆశ్చర్యంగా ఉంది.గులకరాయి కథ ఎవరు రచించారో గానీ కథలో పట్టులేదు, అందుకే రక్తి కట్టలేదు. గతంలో చిన్న కోడికత్తితో గుచ్చితే ఐదు సంవత్స రాలపాటు ఒక అమాయకుడిని జైల్లో పెట్టించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిది. ఇప్పుడు గులకరాయి డ్రామాలో కూడా విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణా ఒక అర్భకుడిని, అమాయకుడిని బలిచేయబోతున్నారు. జగన్ అధికార దాహానికి మరో అమాయకుడు జైలు పాలు కాబోతున్నాడు. ఒక అమాయకుడిని బలిచేసి చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీపీ రాణాకు వర్ల హితవు చెప్పారు.

**డ్రామా ప్రజలకు అర్థమయింది**

చిమ్మ చీకటిలో జగన్ వైపు దూసుకు వచ్చిన రాయిని కెమెరాలో ఎలా బంధించగలరు? స్కాట్లాండ్ యార్డు పోలీసులు కూడా పట్టుకోలేని ఈ అగంతకుడిని మన పోలీసులు ఎలా పట్టుకున్నారు? వైసీపీ ట్రేడ్ మార్క్ గొడ్డలి అయితే గులకరాయి ఎందుకు వాడారు? అందుకే కథ అడ్డం తిరిగింది. జగన్,సజ్జలను సంతృప్తి పరచడానికి రాణా తాపత్రయపడటం మంచిదికాదు. గజమాలకు ఉన్న పుల్ల గుచ్చుకోగానే వెంటనే జగన్ చేయి పుల్ల గుచ్చుకున్న చోటికే వెళ్లటం వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అక్కడి నుంచి నాటకం ప్రారంభమైంది. జగన్ టవల్‌తో గాయాన్ని అద్దుకున్నారు. ఇదీ డ్రామాలో ఒక భాగమే. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జగన్‌కు అందించిన నాణ్యమైన వైద్యం కూడా డ్రామాలో భాగమే. గులకరాయి డ్రామా రచించిన రచయితకు నంది అవార్డు ఇవ్వాలి. జగన్ ఆడింది ముమ్మాటికి డ్రామానే అని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ గులకరాయి డ్రామాలో అద్భుతంగా నటించిన జగన్‌కు 'ఆస్కార్' అవార్డు ఇవ్వాలని వర్ల వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**మళ్లీమళ్లీ అవే డ్రామాలా..**

రాష్ట్ర ప్రజల చెవుల్లో ఒకసారి పూలు పెట్టారు. జగన్ ఒక్క ఛాన్స్ అనడంతో ప్రజలంతా జగన్ భ్రమలో, మాయలో పడ్డారు. అసాధ్యపు వాగ్దానాలు నమ్మి ఓటేసి ముఖ్యమంత్రిని చేశారు. పదే పదే అదే డ్రామా ఆడకూడదు. అందుకే కథ అడ్డం తిరిగింది. రాష్ట్రంలో ఎక్కడ నలుగురు వ్యక్తులు చేరినా ముఖ్యమంత్రి డ్రామా బలే ఆడాడురా.. కాని ఫెయిల్ అయ్యాడురా అని మాట్లాడుకుంటున్నారు. విజయవాడ సీపీ రాణా ఈ విషయంలో తొందరపడొద్దు. అమాయకుడిని బలిచేసి చెడ్డ పేరు తెచ్చుకోవద్దని వర్ల చెప్పారు.

కరెంటు పోతే ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని ఎవరైనా వీధుల్లో తిప్పుతారా? సెక్యూరిటీ వారికి బుర్ర లేదు. ఫ్లాష్ లైట్లన్నీ వెలిగించి ఉండాల్సింది. లైట్లన్నీ ముఖ్యమంత్రిపై పడేలా చేయాల్సింది. కరెంటు లేని సమయంలో వాహనంపై ముఖ్యమంత్రి నిలబడతాను అని చెప్పినా సెక్యూరిటీ అధికారులు అంగీకరించ కూడదు. అలాంటి సమయాల్లో నిలబడనీయకూడదు. మెడలు వంచి కింద కూర్చోబెట్టాలి. సెక్యూరిటీ అధికారుల డ్యూటీ అది. ముప్పు నుంచి తప్పించడానికే ఇలా చేస్తారని వర్ల వివరించారు.

**ఆ రాయి ఎక్కడికి ఎగిరిపోయింది?**

మాకొద్దు ఈ జగన్ అని ప్రజలు నిర్ధారణకు వచ్చారు. అఖండమెజార్టీతో మరలా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి స్థానంలో కూర్చో బెట్టడానికి నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయం జగన్‌కు కూడా అర్థమయింది. అందుకే ఏదో ఒక డ్రామా ఆడి తన అధికారాన్ని నిలబెట్టుకోవాలని తాపత్రయ పడుతున్నారు. ఎవరైనా ఎక్కడి నుంచో దూరం నుంచి చిన్న రాయి విసిరి హత్యా ప్రయత్నం చేస్తారా? ఇదంతా కట్టుకథ కాక పోతే మరేంటి? గులకరాయితో కొట్టి చంపాలనే ప్లాన్ ఎవరికీ రాదు. ఈ కట్టుకథ అల్లిన విజయవాడ పోలీసులకే ఆ ఘనత దక్కుతుంది. హత్యా ప్రయత్నం లేదు, గులకరాయి లేదు, దండలో పుల్ల తగిలి ఉంటుంది తప్పితే మరొకటి కాదని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

## జగన్ రెడ్డికి దళితులు బుద్ధి చెప్పాలి

- దళితులపై అఘాయిత్యాలు చేస్తే వైసీపీలో పదవులు
- తోట త్రిమూర్తులును వైసీపీ నుంచి బహిష్కరించి, ఎమ్మెల్యే అభ్యర్థిత్వం రద్దు చేయాలి
- టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల డిమాండ్



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీలో నాయకులెవరైనా జగన్‌కు దగ్గరవ్వాలంటే వారు కనీసం ఒక దోపిడీ, ఒక దౌర్జన్యం, ఒక హత్య, ఒక అత్యాచారం, కనీసం బూతులు తిట్టడంలోనైనా దిట్ట అయ్యి ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల కోటేశ్వరరావు ఎద్దేవా చేశారు. దళితులను వ్యతిరేకించి వారిపై దాడులు, దౌర్జన్యాలు చేసే వారందరూ జగన్ రెడ్డికి మిత్రులేనన్నారు. దళిత యువకులకు శిరోముండనం చేసిన కేసులో విశాఖ ఎస్సీ, ఎస్టీ సిటీ కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కోటేశ్వరరావు ఇక ప్రకటన విడుదల చేస్తూ మండపేట వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులుకు ఈ కేసులో శిక్ష పడడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దళితులకు న్యాయం జరిగేందుకు 28 ఏళ్లు పట్టినా చివరకు న్యాయం జరగడం మంచి పరిణామన్నారు. దళితులను అవమానించిన వారిని, దళితులను చంపిన వారిని పక్కన పెట్టుకోవడం జగన్‌రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం.

దళితులంటే జగన్ రెడ్డికి చిన్నచూపు. అందుకే దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును పక్కన పెట్టుకున్నాడు. దళితులంటే జగన్‌కి మొదటి నుంచి చిన్నచూపే. దళిత యువకులకు శిరోముండనం చేసిన తోట త్రిమూర్తులుకు జగన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు. ప్రస్తుత వైసీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. దళితులకు శిరోముండనం కేసులో దోషి అయిన తోట త్రిమూర్తులుకు ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇస్తారని గొట్టిముక్కల ప్రశ్నించారు.

అట్రాసిటీ కేసుల్లో దళితులకు న్యాయం చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారు. అంటరానితనం నిర్మూలనకు 2001లో జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నియమించారు. ఆ కమిటీ చేసిన 42 సిఫారసుల అమలు కోసం 18 జీఓలను విడుదల చేసిన దళితబాంధవుడు చంద్రన్న. జీఓ నం. 105 తీసుకొచ్చి అంటరానితనం, దళితులపై అత్యాచారాల నిరోధానికి నడుం బిగించారు. జీఓ నం.107 ద్వారా అట్రాసిటీలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో జిల్లా మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేశారు. జీఓ నం. 108తో అట్రాసిటీ జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలు సందర్శించి సమీక్షించేలా చర్యలు తీసుకున్నారు. జీఓ నం.109 ద్వారా అట్రాసిటీ కేసుల్లో నేరస్తులను శిక్షించేందుకు 10 సంవత్సరాల అనుభవం ఉన్న న్యాయమూర్తులతో ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు చేశారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో దళితులంతా ఏకమై దళిత వ్యతిరేక పార్టీ వైసీపీకి, దళిత్ర ద్రోహి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని, దళిత ద్రోహులకు, దళిత వ్యతిరేకులకు రాజకీయ సమాధి కట్టాలని గొట్టిముక్కల పిలుపునిచ్చారు.

## జగన్ తుగ్లక్ చర్యలతో అమరావతి నాశనం

- పేదలకు ఇళ్ల పేరుతో మోసం
- జగన్‌కేమో వందల కోట్లతో రుషికొండ ప్యాలెస్
- ఓటమి భయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు
- టీడీపీ నాయకుడు భరత్‌రెడ్డి విమర్శలు



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యలతో కళకళలాడే రాజధాని అమరావతి వెలవెలబోయిందని, ఎడారిలా మారిందని, శ్మశానంలా తయారైందని.. టీడీపీ నేత భీమనాదం భరత్‌రెడ్డి మండి పడ్డారు. పేదలకు ఇళ్ల పేరుతో జగన్‌రెడ్డి పేద ప్రజలను వంచించారన్నారు. విశాఖలో రాజధాని కడతానని చెప్పి, జగన్ నివా సం ఉండేందుకు రుషి కొండకు గుండు కొట్టి జనం సొమ్ములు వందల కోట్లు ఖర్చు చేసి రాజమహల్ కట్టుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సైకో జగన్ ఏపీకి రాజధాని లేకుండా చేసి ఆంధ్రా పరువు తీశాడని భరత్‌రెడ్డి మండి పడ్డారు. జగన్ చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నా రని.. రానున్న రోజుల్లో ఓటు రూపంలో జగన్‌కు జనం బుద్ధి చెబుతారన్నారు. పెత్తందారి వ్యవస్థపై పోరాటం అని చెబుతూ.. ఫేక్ ప్రచారంతో పేదలను నయవంచన చేయడమే జగన్‌కు తెలు సన్నారు. ఆంధ్రా దాటి వెళితే రాజధాని ఏది అంటే ఏమీ చెప్పలేకుండా తలదించు కునే పరిస్థితిని ఏపీ ప్రజలకు జగన్ తెచ్చాడన్నారు. ఇటువంటి పరిస్థితిని కల్పించిన జగన్‌ను ఓడించాలని జనం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని భరత్‌రెడ్డి అన్నారు.

**ఓటమి భయంలో వైసీపీ అభ్యర్థులు**

రాజధాని చుట్టూ ఉన్న 32 నియోజక వర్గాల్లో వైసీపీకి ఓటమి ఖాయం అన్నారు. ఈ నియోజకవర్గాల్లో 27 సీట్లు టీడీపీ పక్కాగా గెలుస్తుందన్నారు. వైసీపీ నేతలకు గెలుస్తామనే నమ్మకం పోయిందన్నారు. జనాల్లోకి వెళ్లి ఏమి ప్రచారం చేయాలో తెలియని అయోమయ స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారన్నారు. అమరావతి ముంచిన జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీని గెలిపించడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారని భరత్‌రెడ్డి చెప్పారు.

**పేదలను ముంచిన జగన్**

2014 నుండి 2019 వరకు రాజధాని అమరావతిలో అభివృద్ధి పరుగులు పెట్టిం దన్నారు. సచివాలయం, హైకోర్టుల వంటి భవనాలను నిర్మించిన ఘనత చంద్రబాబు ది అన్నారు. పేదలకు 15 లక్షల ఇళ్లంటూ జగన్ మోసం చేసి.. తాను మాత్రం విశాఖలో విశాలమైన ప్యాలెస్ కట్టుకుని పేదలను ముంచారన్నారు.భారతదేశంలో ఏ ముఖ్యమంత్రికి లేని బంగ్లా కట్టుకున్నారన్నారు. పేదవాడి ఇంటికి జగన్ ప్రభుత్వం ఇచ్చింది లక్షా 80 వేలని... జగన్ ప్యాలెస్‌లో ఫ్యాన్ ఖరీదు మాత్రం 2 లక్షలన్నారు. కరెంట్ పోతే లైట్లకోసం 10 కోట్లతో జనరేటర్ ఏర్పాటు చేశారన్నారు. మాట్లాడితే పెత్తందారులు వర్సెస్ పేదలంటున్న జగన్... ప్రధానికి కూడా లేని వసతులు కల్పించుకునేందుకు జనం సొమ్మును తగలేశాడని భరత్‌రెడ్డి మండిపడ్డారు.

**ఫేక్ ప్రచారంతో మోసం**

హైకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి రాజధాని రైతులను ఏడిపించిన జగన్‌కు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రాజధాని అవసరం లేదంటూ ఫేక్ ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు తరిమికొట్టాలన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, టీడీపీ, బీజేపీ నేతలపై వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలను ప్రజలు గుర్తించాలన్నారు. ఇటువంటి తప్పుడు వార్తలపై జాగ్రత్తగా ఉండాలని భరత్‌రెడ్డి హితవు పలికారు. తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ...కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైసీపీ కుట్ర చేస్తోందన్నారు. వందల కోట్లను కుమ్మరిస్తూ... తప్పుడు వార్తలను సృష్టిస్తున్నారన్నారు. తప్పుడు వార్తలతో జనాలను మోసగించి వైసీపీ తిరిగి అధికారంలోకి రావాలనుకుంటోందన్నారు. దాదాపుగా 150 యూట్యూబ్ ఛానల్స్‌ను కొనేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని భరత్‌రెడ్డి విమర్శించారు.

**జగన్‌కు బుద్ధి చెప్పటం ఖాయం**

తప్పుడు ప్రచారాలు చేస్తూ... రాజధాని లేకుండా చేసిన జగన్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని భరత్ రెడ్డి అన్నారు. రాజధాని రైతులను మోసం చేసిన జగన్‌ను నమ్మే పరిస్థితుల్లో జనం లేరన్నారు. మరోసారి చంద్రబాబును అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు. జగన్ మోసాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. మరోసారి జగన్ రెడ్డి చెబుతున్న మాయ మాటలను నమ్మబోరన్నారు. టీడీపీకి భారీ మెజార్టీ ఇచ్చి వైసీపీకి డిపాజిట్లు లేకుండా చేస్తారని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# తీర ప్రాంతంపై జగన్ కళ్లు..

- గేట్ వే ఆఫ్ జగన్‌గా మార్చి దోచుకునేందుకు కుట్ర
- కేఎస్పీఎల్ మీద దాడి...బెదిరించి అరబిందో సంస్థకు వాటాల బదిలీ
- రూ.200 కోట్ల లాభాల్లో ఉన్న కంపెనీని కొట్టేసిన జగన్ బినామీలు
- ధ్వజమెత్తిన టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి



అమరావతి(చైతన్యరథం): కంటపడిందల్లా దోచుకునే దోపిడీల జగన్ కళ్లు తీర ప్రాంతంపై పడ్డాయని.. తీర ప్రాంతాన్ని గేట్ వే ఆఫ్ జగన్‌గా మార్చి దోచుకునేందుకు తెరలేపారని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 974 కిలో మీటర్ల మేర ఉన్న సువిశాలమైన సముద్ర తీరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించి 'గేట్ వే ఆఫ్ ఇండియా'గా మార్చడానికి గతంలో చంద్రబాబు నాయుడు కృషి చేస్తే.. జే గ్యాంగ్ దాన్ని దోపిడీకి 'గేట్ వే ఆఫ్ జగన్' గా మార్చారన్నారు.

### షేర్లకోసం తుపాకీలతో బెదిరింపులు

జగన్‌రెడ్డి దోపిడీకి అడ్డు, అదుపు లేకుండా పోయిందని ఆనం మండిపడ్డారు. తీర ప్రాంతాల అభివృద్ధిని గాలికి వదిలేసి జగన్‌రెడ్డి దోపిడీకి ప్రణాళికలు రచించడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు హయాంలో కాకినాడ పోర్టులో విస్తృతంగా అభివృద్ధి జరిగితే, జగన్ కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ (కేఎస్పీఎల్)లో షేర్లు కొట్టేసేందుకు కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డిని రంగం లోకి దింపి దోపిడీకి ప్రణాళికలు రచించారన్నారు. కేఎస్పీఎల్‌లో షేర్లు ఇవ్వాలంటూ ఆ కంపెనీ యజమానులను తుపాకులతో బెదిరించారన్నారు. విజయసాయిరెడ్డి అల్లుడు శరత్ చంద్రారెడ్డికి చెందిన అరబిందో ఇన్ఫ్రా.. కేఎస్పీఎల్ షేర్ కొనే నాటికి అప్పుడు దాని విలువ రూ.220 ఉంది. ఆ షేర్‌ను ఎంత ప్రీమియం చెల్లించి కొన్నారు. ఏ రూపంలో చెల్లింపులు చెల్లించారో కూడా బయటపెట్టడంలేదు.

ప్రపంచంలో ఎక్కడైనా... లాభాల్లో నడిచే కంపెనీని తక్కువ మొత్తానికి అమ్ముకోవడం జరగదు. కానీ జే గ్యాంగ్ బెదిరింపులతో లాభాల్లో నడుస్తున్న కేఎస్పీఎల్ షేర్లను తక్కువ మొత్తానికి అమ్ముకున్నారు. అప్పట్లో కేఎస్పీఎల్‌కు మొత్తం టర్నోవర్‌లో 32 శాతం లాభాలు వస్తున్నాయి. ఇంత లాభాల్లో నడిచేవి అప్పట్లో రాష్ట్రంలో ఐదు కంపెనీలు కూడా లేవు. పోరులో 15 బెర్తులు పూర్తి చేసి మొత్తం నెట్‌వర్త్ విలువ రూ.1780 కోట్లు ఉంది. అయినా పోర్టు యాజమాన్యం తన వాటాను తక్కువ మొత్తానికి అమ్మిందంటే జే గ్యాంగ్ ఎంతగా బెదిరించిందో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ సీ పోర్టుకు 2020 లో రూ. 170 కోట్లు, 2021 లో రూ. 205 కోట్లు, 2022 లో రూ.241 కోట్లు, 2023 లో రూ. 240 కోట్ల లాభాల వచ్చాయి. అటువంటి కంపెనీని ఎవరైనా అమ్ముకుంటారా? ఈ పోర్టు కొన్న అరబిందో ఇన్ఫ్రా అనుభవం ఏంటి? ఈ కంపెనీ జగన్ అక్రమాస్తుల కేసులో ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డి అల్లుడు పెనాక శరత్ చంద్రారెడ్డిది. ఈ రియల్ ఎస్టేట్ కంపెనీకి కేఎస్పీఎల్‌లో వాటాల బదిలీకి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అనుమతి ఇచ్చింది. అంతకుముందు అరబిందో ఇన్‌ఫ్రాకు దేశంలో ఎక్కడా పోర్టుల్లో పనిచేసిన అనుభవం లేదు. పోర్టులు నిర్వహించే, నిర్మించే అర్హత లేని సంస్థకు, కనీసం పోర్టు గోడలకు ఎప్పుడూ రంగులు కూడా వేని కంపెనీకి కేఎస్పీఎల్‌లో ప్రధాన వాటా దక్కేలా జగన్‌రెడ్డి చక్రం తిప్పారు. అరబిందో ఇన్ఫ్రా ద్వారా పోర్టులో వాటాలు చివరికి జగన్ రెడ్డికి వస్తాయి కాబట్టే ఆగమేఘాలమీద బదిలీకి ఆమోదం తెలిపారు.

### రూ.965.65 కోట్లు.. రూ.9కోట్లుగా మారిన వైనం

జగన్ బినామీలకు కేఎస్పీఎల్ వాటాలు అమ్మిన తరువాత జగన్ ప్రభుత్వం మరోసారి ఆడిట్ చేయించి కట్టాల్సిన రూ.965.65 కోట్లను,రూ.(9కోట్లుగా మార్చి మాయ మాయ చేసింది. ఈ 965 కోట్లలో జగన్‌రెడ్డి వాటా ఎంతనేది తేలాలి. విజయసాయిరెడ్డి అల్లుడు సంస్థ అరబిందో ఇన్ఫ్రాకు షేర్లు బదిలీ అయిన తరువాత ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను కూడా మాఫీ చేసేశారు. రూ.1780 కోట్ల విలువైన పోర్టును అత్యంత తక్కువకు చేజిక్కించుకోవడం వెనుక ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం ఉంది. టీడీపీ అధికారంలోకి రాగానే వడ్డీతో సహా వసూలు చేస్తామని ఆనం హెచ్చరించారు.

### అవినీతిపై చర్యలు

అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా టీడీపీ పాలన సాగిందన్నారు. కాకినాడ పోర్టును విస్తరించిన ఘనత టీడీపీదే అన్నారు. పోర్టు విస్తరణతో వందల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. వందల కోట్లు ఆదాయాన్ని కొల్లగొట్టేందుకు జగన్ కుట్రలు చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ దోపిడీపై విచారణ చేపడతామన్నారు. జగన్ దోపిడీని బయట పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. బినామీలను జైళ్లకు పంపిస్తామన్నారు. వైసీపీ అదికారం లోకి రాకపోతే జగన్, విజయసాయి దేశం వదిలి పరారవ్వడం ఖాయమని ఆనం స్పష్టం చేశారు.

### జైలుకు పోతారంటూ బెదిరించి..

ఎంత బెదిరించినా జే గ్యాంగ్‌కు మొదట్లో కేఎస్పీఎల్ యాజమాన్యం లొంగలేదు. దీంతో ఆడిట్ నివేదిక అంటూ కేఎస్పీఎల్ రూ.965.65 కోట్లు ఎగ్గొట్టినట్లు తప్పుడు రిపోర్టులు సృష్టించారు. ఆ నగదును ప్రభుత్వా నికి కట్టేందుకు కూడా కేఎస్పీఎల్ యాజమాన్యం అంగీకరించింది. దాంతో విజయసాయిరెడ్డి మరోసారి 1999 నుండి ఆడిట్‌కు ఆదేశించారని.. మరోవైపు అరబిందో సంస్థకు షేర్లు అమ్మకపోతే కాకినాడ సీ పోర్టు యాజమాన్యంతో పాటు వారి కుటుంబసభ్యుల ను,పిల్లలను సైతం జైళ్లకు పంపిస్తామని బెదిరించారు. ఒకవైపు విజయసాయిరెడ్డి, మరోవైపు ప్రభుత్వం నుండి వస్తున్న బెదిరింపులు, వేధింపులు తట్టుకోలేక కాకినాడ సీ పోర్టు యాజమాన్యం దశాబ్దాల పాటు శ్రమించి సృష్టించుకున్న వ్యాపార సామ్రాజ్యాన్ని వదులుకోవాల్సి వచ్చింది. వాటాల బదిలీలకు కంపెనీ యాజమాన్యం చేత 2020, డిసెంబర్ 5వ తేదీన బలవంతంగా లేఖ రాయించుకుని ఐదు రోజుల వ్యవధిలో అదే నెల 10న ఆంధ్రప్రదేశ్ మారి టోరి యం బోర్డ్ నుండి అంగీకారం తీసుకుని, ఆ నెలలోనే 24వ తేదీన జీవో నెంబర్ 17ను ఆగమేఘాల మీద ఇచ్చి.. వాటాలు బదిలీ చేయించారు. ఈ జీవో వెనుక సీఎంఓ ఒత్తిళ్లు, జగన్‌రెడ్డి బెదిరింపులు ఉన్నాయి. ఏడాదికి దాదాపు రూ.200 కోట్లకు పైగా లాభాల్లో ఉన్న కంపెనీ షేర్లను తక్కువ మొత్తానికి కొట్టేసి విజయసాయిరెడ్డి గ్యాంగ్ కోట్లు దండుకున్నారని ఆనం ఆరోపించారు.

# సీఎస్, డీజీపీని బదిలీ చేయాలి

- ఇంటెలిజెన్స్ చీఫ్‌ని కూడా..
- ఈసీకి ఎన్డీఏ నేతల ఫిర్యాదు
- ఈసీ వద్దకు వెళ్లిన అరుణ్ సింగ్, కనకమేడల, నాదెండ్ల, జీవీఎల్
- ఏపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఫిర్యాదు
- కొందరు అధికారులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని వినతి



న్యూఢిల్లీ: ఏపీలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లను బదిలీ చేయాలని ఎన్డీఏ కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కనకమేడల రవీంద్రకుమార్, నాదెండ్ల మనోహర్, అరుణ్ సింగ్, జీవీఎల్ నరసింహారావు మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేశారు. ఏపీ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని తెలిపారు. కొందరు అధికారులు వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని, విపక్ష నేతలను వైసీపీ ప్రభుత్వం వేధిస్తోందని ఈసీకి వివరించారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ఏపీలోని సమస్యాత్మక పోలింగ్ బూత్ లలో వీడియో రికార్డింగ్ కు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎన్డీఏ నాయకులు మీడియాతో మాట్లాడారు

టీడీపీ నేత కనకమేడల రవీంద్రకుమార్ మాట్లాడుతూ, ఎన్డీఏ నేత అరుణ్‌సింగ్ నేతృత్వంలో తాము ఎన్నికల సంఘాన్ని కలిశామని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లను కూడా కలిసి ఏపీలో పరిస్థితులను వివరించామని వెల్లడించారు. ఏపీ సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీపీ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ, ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగిస్తున్నారని ఈసీకి నివేదించామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కూడా సీఎస్ తనకు అనుకూలమైన అధికారులకు పోస్టింగులు ఇచ్చిన వైనాన్ని, సీఈవోను కూడా తన వద్దకు పిలిపించుకుని సమీక్షలు చేస్తూ, ఎన్నికల సంఘానికి స్వతంత్ర ప్రతిపత్తి లేకుండా ఆయన వ్యవహరిస్తున్న తీరును ఈసీకి వివరించామని కనకమేడల తెలిపారు. డీజీపీ పోలీసు బలగాన్నంతా తన నియంత్రణలో ఉంచుకుని, ప్రధాని హాజరైన సభకు కూడా సరైన బందోబస్తు కల్పించకుండా, ప్రోటోకాల్ చర్యలు తీసుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరించారన్న విషయాన్ని ఈసీకి తెలియజేశామని అన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన అనంతరం బీజేపీ నేత అరుణ్ సింగ్ మాట్లాడుతూ, ఏపీ డీజీపీ, సీఎస్, ఇంటెలిజెన్స్ డీజీపీ వైసీపీ ఒత్తిళ్లకు లోబడి పనిచేస్తున్నారని, వారు స్వతంత్రంగా పనిచేయలేకపోతున్నారన్న విషయాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఇప్పటికే చంద్రబాబు అనేక ఫిర్యాదులు చేశారని అరుణ్ సింగ్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, మూడు పార్టీల నేతలు ఇవాళ ఎన్నికల సంఘాన్ని కలిసి కొన్ని నివేదికలు అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిస్థాయిలో క్షీణించాయని, సాక్షాత్తు ముఖ్యమంత్రికే రక్షణ లేదన్న విషయాన్ని ఈసీకి వివరించామని తెలిపారు. చంద్రబాబుపైనా, పవన్ కల్యాణ్ పైనా చాలా ప్రాంతాల్లో కావాలనే రాళ్ల దాడులు చేయిస్తున్నారన్న విషయాన్ని ఈసీకి తెలియజేశామని చెప్పారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీపీ, సీఎస్ ల పర్యవేక్షణలోనే ఇన్ని సంఘటనలు జరుగుతుంటే, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని తాము భావిస్తున్నట్టు నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఓటరు లిస్టు అక్రమాలపై జాగ్రత్తగా పరిశీలన చేపట్టాలని ఈసీని కోరామని చెప్పారు. అధికారం కోల్పోతామన్న భయంతో జిల్లాల్లో కిందిస్థాయి అధికారులను కూడా బెదిరించే స్థాయికి వచ్చారని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. తమ వద్ద ఉన్న ఆధారాలతో చంద్రబాబు ఇప్పటికే పలు లేఖలు రాశారని వివరించారు. ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలన్నదే తమ అభిమతం అని నాదెండ్ల స్పష్టం చేశారు.

## చంద్రబాబు, టీడీపీ నేతలపై నమోదైన కేసుల్లో దిగొచ్చిన ఏపీ సర్కార్

- వివరాలు నేతల మెయిల్‌కు పంపిచాం
- హైకోర్టుకు చెప్పిన ప్రభుత్వ న్యాయవాదులు

అమరావతి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, ఇతర నాయకులపై నమోదైన కేసుల్లో ఏపీ ప్రభుత్వం దిగొచ్చింది. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలు ఇచ్చేందుకు సర్కార్ ముందుకొచ్చింది. ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై మంగళవారం) హైకోర్టులో విచారణ జరిగింది. కేసుల వివరాలను చంద్రబాబు, ఇతరులకు మెయిల్‌లో పంపామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో ఒకసారి మెయిల్ చెక్ చేసుకుని చెప్పాలని పిటిషనర్‌ల తరఫున న్యాయవాదులను హైకోర్ట్ న్యాయమూర్తి కోరారు.

కాగా.. చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు నారాయణ, అయన్నపాత్రుడు, రామచంద్ర యాదవ్ పై కేసుల వివరాలు ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మార్చి 1వ తేదీన డీజీపీకి లేఖ రాసినప్పటికీ నేటి వరకు వివరాలు ఇవ్వలేదని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ పిటిషన్ దాఖలు చేశారు.

గత విచారణలో కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. వివరాలు పేర్కొనకపోతే నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉందని కోర్టుకు పిటిషనర్ల తరఫు లాయర్లు వివరించారు.

## టూకీగా..

రాయి దాడి కేసులో
### అక్రమంగా ఇరికిస్తున్నారు
- మహిళల ఆందోళన

విజయవాడ: సీఎం జగన్‌పై రాయి దాడి కేసులో తమవారిని అక్రమంగా నిర్బంధించారంటూ విజయవాడ వడ్డెరకాలనీ వాసులు ఆందోళనకు దిగారు. పోలీసుల తీరుకు నిరసనగా డాబాకొట్ల సెంటర్‌లో మంగళవారం రాస్తారోకో చేశారు. రూ.200 ఇస్తామని చెప్పి జగన్ రోడ్‌షోకు తీసుకెళ్లారని, ఇస్తామన్న డబ్బులు ఇవ్వకుండా తప్పుడు కేసులు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తమవారు ఎక్కడున్నారో కూడా చెప్పడం లేదని ఆవేదనకు గురయ్యారు. సీఎంపై రాయి దాడి జరిగిన సమయంలో తమ వారు ఆ ప్రాంతంలో లేకపోయినా ఐదుగురు పిల్లలను తెల్లవారుజామున పోలీసులు తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఈ కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే విడుదల చేయకపోతే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

### కావలి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురి దుర్మరణం

కావలి: నెల్లూరు జిల్లా కావలి వద్ద రహదారి నెత్తురోడింది. కావలి రూరల్ మండలం గౌరవరం వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. రహదారిపై ఆగి ఉన్న ఓ లారీని వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఘటన స్థలంలోనే మరణించారు. మృతులను కావలి డివిజన్ పరిధిలోని ఉలవపాడు మండలం చాకిచర్ల... 

కావలి డివిజన్ పరిధిలోని ఉలదంకి మండలం చామదల గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా శ్రీరామ నవమి ఉత్సవ సామగ్రి కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.

### నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు

-456 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
-124 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా భారీగా నష్టపోయాయి. ఇజ్రాయెల్, ఇరాన్ ల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 456 పాయింట్లు కోల్పోయి 72,943కి పడి పోయింది. నిఫ్టీ 124 పాయింట్లు నష్టపోయి 22,147 వద్ద స్థిరపడింది. ఐటీ, టెక్, టెలికాం, బ్యాంకెక్స్, మెటల్, రియాల్టీ, కన్జ్యూమర్ గూడ్స్ సూచీలు నష్టపోయాయి.

### 'కేంద్ర బలగాలను నియమించాలి'

అమరావతి: ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలంటే కేంద్ర బలగాలతో ఏపీలో ఎన్నికలు జరిపించాలని ప్రముఖ సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నట్టికుమార్ అన్నారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ కు రాయి దెబ్బ తగలటం శాంతిభద్రతల లోపమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభలోనూ, తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ సభల్లోనూ శాంతిభద్రతల వైఫల్యం కనిపించిందన్నారు. సీఎం జగన్ సభ అంటే 1000 మీటర్ల మేర సెక్యూరిటీ ఆధీనంలో ఉంటుందని కానీ ఆ సమయంలో సెక్యూరిటీ అంతాఏమైందని ప్రశ్నించారు. ఇది ఆకతాయిలు చేసిన పనిలా లేదన్నారు. జగన్‌కు దెబ్బ తగలాగానే, సోషల్ మీడియాలో, కొన్ని ఛానెళ్లలో గగ్గోలు పెట్టిన బ్రైట్స్, వీడియోలు ఎలా బయటకు వచ్చాయని ప్రశ్నించారు. ఇదంతా ప్రతిపక్షం మీద నెపం వేయటానికేనని అర్థమవుతోందన్నారు. ఎలక్షన్ కమిషన్ దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అసలు నిజాలను నిగ్గు తేల్చాలని కోరారు. కేంద్ర బలగాలతో సీఎం నుంచి సామాన్యుల వరకు సెక్యూరిటీ అందించాలని కోరారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న సీఎంకు ఇలా జరిగితే, సామాన్యుల పరిస్థితి ఏంటని నిలదీశారు.

# మీ ఫోన్ దర్యాప్తు అధికారికి ఇవ్వండి

## - దర్యాప్తుకు సహకరించాలని అవినాష్‌కు సునీత కౌంటర్

కడప: మాజీమంత్రి వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి చెబుతున్నవన్నీ అసత్యాలేనని వివేకా కుమార్తె సునీత తిప్పికొట్టారు. ఆయన ఫోన్ సీబీఐకి ఇచ్చి దర్యాప్తునకు సహకరించాలని హితవు పలికారు. ఈర్ష్య, ద్వేషంతోనే తాను ఆరోపణలు చేస్తున్నానని అవినాష్ చేసిన ఆరోపణలపై మంగళవారం కడపలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు నాకు అవినాశే పరిచయం లేనప్పుడు ద్వేషం ఎక్కడి నుంచి వస్తుందో తెలియదు. వివేకా మర్డర్ కేసులో బహుశా రాజకీయ నాయకులు కల్పించుకోకపోతే ఒక కానిస్టేబుల్ తేల్చి పడేసే కేసు ఇది. అన్ని ఆధారాలు ఉన్నాయి. కానీ రాజకీయ నాయకుల ప్రభావంతో ఐదు సంవత్సరాల తర్వాత కూడా ఇంకా పోరాడుతూనే ఉన్నాను. ఇంకా సాగుతూనే ఉంది.ఎంతకాలం సాగుతుందో తెలియదని సునీత అన్నారు

వివేకా హత్యకేసులో దస్తగిరి అప్రూవర్ అయినంత మాత్రాన తప్పించుకునే అవకాశం లేదని సునీత అన్నారు. కేసు దర్యాప్తు ఆలస్యం అవుతోందంటున్న ఎంపీ అవినాష్‌రెడ్డి..పోలీసులతోగానీ, సీబీఐతోగానీ ఈ విషయంపై ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తే ఎలా? దారుణ హత్య విషయంలోనూ రాజకీయాలే చేస్తారా? అని మండిపడ్డారు. రాజకీయాలే కాకుండా ప్రతి ఒక్కరికీ జీవితం కూడా ఉంటుందని గుర్తించాలని హితవు పలికారు.

తనకుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నామని అవినాష్ అంటున్నారు. వివేకా కుటుంబం గురించి ఏమైనా ఆలోచించారా? వివేకా హత్యకేసు దర్యాప్తు గురించి పోలీసులతో, సీబీఐతో ఎప్పుడైనా మాట్లాడారా? గూగుల్ టేకౌట్ ఫ్యాబ్రికేటెడ్ అని అంటున్నారు.గూగుల్ టేకౌట్ రిపోర్టును సీబీఐ, సర్వే ఆఫ్ ఇండియా, ఎఫ్ఎస్ఎల్ తయారు చేశాయి. అవినాష్‌పై సర్వే ఆఫ్ ఇండియా, ఎఫ్ఎస్ఎల్‌కు కూడా కోపం ఉంటుందా? మీ ఫోన్ దర్యాప్తు అధికారికి ఇవ్వండి. కడిగిన ముత్యంలా బయటకు వస్తారని సునీత అన్నారు.



### సాక్షులు చనిపోతున్నారనే..

గూగుల్ టేకౌట్ ప్రకారం.. అవినాష్‌రెడ్డి ఇంట్లో గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. వివేకా హత్య ఘటనపై జగన్‌కు ఏమని సమాచారం ఇచ్చారు. గుండెపోటు అని చెప్పారా? హత్య అని చెప్పారా? హత్య అని తెలిస్తే జగన్ వెంటనే డీజీపీకి ఫోన్ చేయాలి కదా. సాక్షులు చనిపోతున్నారన్న కారణంతో ఈ కేసును ఏపీ నుంచి తెలంగాణకు సుప్రీం కోర్టు మార్చింది. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా అవినాష్ కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. మీకోసం వివేకా ప్రచారం చేశారన్నారు. అది నిజమే. మీ కోసం అంతగా కష్టపడిన వ్యక్తి కోసం మీరేం చేశారు.. అవినాష్ ఎంపీగా.. జగన్ సీఎంగా ఉన్నారు. మాకు న్యాయం చేశారా? వివేకా చేసిన మంచిపనుల గురించి ఈ ఐదేళ్లలో ఒక్కమాట చెప్పారా? మీ కోసం కష్టపడిన వ్యక్తి గురించి ఒక్కసారైనా మీ పత్రికలో రాశారా? పార్టీ కోసం ఎంతో కష్టపడిన షర్మిలకు 2014లో సీటు ఎందుకు ఇవ్వలేదు? ప్రజలకు ఏం చేశారని అవినాష్‌రెడ్డికి సీటు ఇచ్చారు. వివేకా ఆఖరి కోరిక తీర్చే బాధ్యత మీకు లేదా? ఆ అవకాశం అవినాష్‌కు ఉంది. పోటీ నుంచి తప్పుకొని షర్మిలకు మద్దతివ్వండి. కడప జిల్లా ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. హంతకులకు ఓటు వేయొద్దు. మీకోసం పోరాడే వారికి ఓటు వేయండి. మేం సీబీఐని ప్రభావితం చేస్తున్నామంటే ఎవరైనా నమ్ముతారా? ఐదేళ్లుగా కేసు ముందుకెళ్లడం లేదంటే ఎవరి సత్తా ఏంటో అర్థమవుతోందని సునీత అన్నారు.

---

## అనంత గిరిజనుల గొంతులెండబెట్టిన
# గిరిజన ద్రోహి జగన్‌రెడ్డి

- జగన్ రెడ్డి అహాన్ని దళిత, గిరిజనులే అణచివేస్తారు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి మండిపాటు

కళ్యాణదుర్గం(చైతన్యరథం): భైరవానితిప్ప రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి అనంతపురం జిల్లా గిరిజనులకు దాహార్తితో గొంతులెండేలా జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం తాగునీటికి ప్రజలు కటకటలాడుతున్నారని, అయినా జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం మొద్దునిద్ర వీడటం లేదన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిలయం 'ప్రజావేదిక' పేరుతో కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో మంగళవారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరహరి వరప్రసాద్ పాల్గొని గిరిజన సమస్యలపై మాట్లాడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 13 వేల గిరిజన ఓట్లు ఉన్నాయని, ప్రతి గిరిజనుడు సురేంద్రబాబుకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందన్నారు. కళ్యాణదుర్గం ప్రజలు బతుకుదెరువు కోసం పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలకు వలస వెళుతున్నారు. ఇక్కడ టమాట పంట పెద్ద ఎత్తున పండిస్తున్నారు. టమాటాకు గిట్టుబాటు ధరలు లేని సమయంలో రైతులు ఎంతో తీవ్రంగా నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు టమాటాను నిల్వ చేసుకునేందుకు ఒక కోల్డ్ స్టోరేజీ నిర్మించి కెచెప్, సాస్ లాంటి టమాటా ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకొస్తామన్నారు. చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాలతో ప్రజల వలసలను అరికడుతామన్నారు.




చంద్రబాబు నాయుడు అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తే.. జగన్‌రెడ్డి నిర్దాక్షిణ్యంగా వాటిని రద్దుచేసి దళిత, గిరిజనుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. జగన్‌రెడ్డి పాలనలో గిరిజన జాతి మనుగడ కోల్పోయే పరిస్థితి దాపురించిందని, జగన్‌రెడ్డి తన పాదయాత్రలో అమరావతే రాజధానని నమ్మించి అధికారంలోకి రాగానే మూడు ముక్కలాటతో అమరావతిని నాశనం చేశాడన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదంటే ఒక్క ఆంధ్రప్రదేశే కనబడుతోందన్నారు. చంద్రబాబు మీద అక్కసుతో ప్రజా వేదికను కూలగొట్టిన జగన్‌రెడ్డి అహాన్ని కూల్చడానికి దళిత, గిరిజనులు సిద్ధంగా ఉన్నారని నరహరి వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

## శిరోముండనం కేసులో
# వైసీపీ ఎమ్మెల్సీ త్రిమూర్తులుకి జైలు శిక్ష

విశాఖపట్నం: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుదలైంది. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులుకు విశాఖపట్నం ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీకి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అలాగే మరో సెక్షన్ కింద ఆరు నెలల జైలు శిక్ష విధించింది. రెండు శిక్షలూ ఏక కాలంలోనే అనుభవించాలని చెప్పింది. జైలు శిక్షతో పాటు లక్షా 50 వేల జరిమానాను అట్రాసిటీ కోర్టు విధించింది. ఈ కేసులో మొత్తం 10 మందిని కోర్టు దోషులుగా గుర్తించింది. ఈ పది మందిలో ఒకరు మృతి చెందారు. తీర్పు సమయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కోర్టులోనే ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఎన్నికల్లో పోటీపై త్రిమూర్తులకు భారీ ఊరటే లభించింది. ఎందుకంటే.. రెండేళ్లలోపే శిక్ష పడటంతో పోటీకి అడ్డంకులు తొలిగాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు.. ఈ కేసులో బెయిల్ కోసం వ్యక్తిగత పూచీతో పాటు బెయిల్‌కోసం త్రిమూర్తులు దరఖాస్తు చేసుకున్నారు.

### 28 సంవత్సరాల నిరీక్షణకు ఫలితం....

1996 డిసెంబర్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో ఐదుగురు దళిత యువకులను చిత్ర హింసలకు గురి చేసి ఇద్దరికి శిరోముండనం చేశారు. ఈ ఘటనపై అప్పట్లో కేసులు నమోదు అయ్యాయి. శిరోముండనం ఘటనలో పది మందిని నిందితులుగా పోలీసులు గుర్తించారు. ప్రధాన ముద్దాయిగా అప్పటి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఉన్నారు. ప్రస్తుతం మండపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట త్రిమూర్తులు బరిలో ఉన్నారు. ఈ కేసులో అప్పట్లో తోట త్రిమూర్తులు జైలుకు కూడా వెళ్లారు. ఈకేసు 2019 నాటి వరకు మొత్తం 146 సార్లు వాయిదా పడింది. దాదాపు 28 సంవత్సరాలుగా న్యాయం కోసం నిరీక్షిస్తున్న బాధితులు, దళితసంఘాలకు విశాఖ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చినతీర్పుతో ఫలితం లభించినట్లైంది. కోర్టు తీర్పుతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాగా ఈ కేసులో సస్పెన్షన్ ఆఫ్ జడ్జిమెంట్ కోసం కోర్టులో తోట త్రిమూర్తులు, సహ నిందితులు అప్పీల్ చేశారు. వీరి అభ్యర్థన మేరకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

చైతన్యరథం

# అన్నం పెట్టే రైతులను ఆదుకుంటాం: ప్రశాంతి రెడ్డి

## టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు ఇప్పిస్తాం - వైసీపీ నుంచి టీడీపీలోకి 200 మందితో భారీ చేరికలు



కోవూరు చైతన్యరథం: వేగూరు పంచాయతీ పరిధిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అన్నం పెట్టే రైతులను తమ ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని కోవూరు టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వేగురు పంచాయతీ పరిధిలో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ప్రచార రథంపై ఎక్కి ఆమె ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పంట పొలాలకు సంబంధించిన కాలువలకు పూడిక తీయకపోవటం వలన రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిరది. మన ప్రభుత్వం వస్తే కెనాల్ పూడిక మట్టి తీయించి ,అన్నం పెట్టే రైతన్నలకు సకాలంలో సాగునీరు, త్రాగునీరు అందిస్తానని మాట ఇస్తున్న. పెన్నా రీచ్‌లో ఇసుక పనికి వెళ్లే కూలీలకు ముదివర్తి రీచ్ ఓపెన్ చేయడం వలన ఇక్కడి కూలీలకు ఉపాధి దొరకడం లేదు. వీరి కోసం 100 రోజుల ఉపాధి హామీ పథకంలో భాగంగా పని కల్పిస్తాం. ఈ గ్రామానికి ఇదివరకే వేమిరెడ్డి తన స్వంత నిధులతో స్మశాన వాటిక ఏర్పాటు చేశారు. దూర ప్రయాణం దృశ్య సీతారామపురం ప్రజలు ,కంద్రిగ ప్రజలు స్మశాన వాటిక కావాలని అడిగినారు. తప్పకుండా పరిష్కరిస్తాం. ఇల్లు లేని నిరుపేదలకు వైసీపీ ప్రభుత్వం హయంలో పట్టాలు ఇచ్చారు.. కానీ స్థలలు కేటాయించలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల స్థలాలు ఇప్పించి నిర్మాణాలు చేపడతాం. అంబేద్కర్ విగ్రహం వద్దఇరుకుగా ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేసి, బీసీ కాలని వరకు సిసి రోడ్డు వేస్తాం. గ్రామ అభివృద్ధి కోసం పెండిరగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

### వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు మండలం పడుగుపాడు నుంచి పలువురు ముఖ్య నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ సమన్వయంలో ముందుకు సాగాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్య ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



పడుగుపాడుకు చెందిన విన్నకోట రాధాకృష్ణ(రాశి), షేక్ రఫీ, షేక్ షఫీ, గుండుమళ్ళీ శీనయ్య, కుమార్, షేక్ అల్లాభక్షు,షేక్ సర్దార్,షేక్ అల్లిమా,జార్జి మరో 100 మంది నాయకులు, కార్యకర్తలు వైసీపీకి రాజీనామా చేసి ప్రశాంతి రెడ్డి సమక్షంలో, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో బిజెపి జనసేన మద్దతుతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే కోవూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమములో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో కార్మికులకు కనీస ఉపాధి కరువు

**- లక్షలాది కార్మికుల పొట్టగొట్టిన జగన్‌రెడ్డి**

**- మండిపడ్డ మాజీమంత్రి నెట్టెం రఘురామ్**



**విజయవాడ (చైతన్యరథం):** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కార్మికులకు కనీస ఉపాధి కరువైందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. మంగళవారం విజయవాడ ఆటోనగర్‌లోని ఎన్ఏసీ హాల్‌లో ఆటోనగర్ అనుబంధ సంఘాలు, రవాణా రంగ కార్మికుల ప్రతినిధులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ పాలనలో గాడితప్పిన కార్మిక వ్యవస్థ తిరిగి చక్కదిద్దాలంటే... అది చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. కార్మికులంతా ఈ విషయాన్ని గ్రహించి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతు తెలపాలని కోరారు. టీడీపీ హయాంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని, చంద్రన్న బీమా ద్వారా ఎంతో మంది కార్మికుల కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో ఆటోమొబైల్ రంగం కుదేలైందని, కరోనాతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రవాణా రంగంపై... జగన్ ప్రభుత్వ గ్రీన్ ట్యాక్స్ భారాన్ని మోపి దోచుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికులు, రవాణా రంగంపై ఆధారపడిన వారు ఆలోచించి ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, విజయవాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని), గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, జనసేన టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఆవిశెట్టి వాసు, బీజేపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పోతంశెట్టి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎమ్.ఎస్ బేగ్, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో బీసీలకు తీరని ద్రోహం

**- మండిపడ్డ టీడీపీ నేత గళ్ళా మాధవి**



**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలకు తీరని ద్రోహం చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 33వ డివిజన్‌లోని దేవాపురంలో జరిగిన జయహో బీసీ ముగింపు సభలో జోన్ 5 టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, తాళ్ల వెంకటేష్, నిమ్మల శేషయ్యలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ మరోసారి రానున్న ఎన్నికల్లో మోసం చేసి ముఖ్యమంత్రి అయ్యేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్లలో బీసీలకు సీఎం జగన్ చేసిన మేలేంటో చెప్పాలని డిమాండు చేశారు. రిజర్వేషన్లలో కూడా కోత విధించారని ఆరోపించారు. సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి బీసీల నోట్లో వైసీపీ ప్రభుత్వం మట్టికొట్టిందని మండిపడ్డారు. బీసీల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేసారని, ఆదే కోవలో చంద్రబాబు అనేక పథకాలు, పదవులతో గౌరవం కల్పించారన్నారు. బీసీలకు తగిన న్యాయం దక్కాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి పేరయ్య, అడక శ్రీనివాస్,ఈశ్వర్, కన్నా రజిని, అళ్ల హరి , బోపూరి నరేంద్ర, చంద్రగిరి బాబు, చింతకాయల శివ, అలివేలమ్మ,వినోద్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌కి ఓటేద్దాం సైకోను ఇంటికి పంపుదాం

*- చంద్రబాబు పాలనలోనే యువతకు న్యాయం: డాక్టర్ మారెడ్డి రామిరెడ్డి*





పులివెందుల చైతన్యరథం: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్‌కి ఓటేద్దాం రాష్ట్రంలో ఉన్న సైకోను ఇంటికి పంపుదామని, చంద్రబాబు పాలనలోనే యువతకు న్యాయం జరుగుతుందని అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కుమా రుడు డాక్టర్ రామిరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జయమ్మ కాలనీ, చిన్న కొండ రెడ్డి కాలనీ, వాసవి కాలనీ, గాయత్రీ కాలనీ, అహెూబిలా, ఇందిరానగర్ కాలనీలలో రామి రెడ్డితో పాటు బీటెక్ రవి కుటుంబ సభ్యులు మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘన రెడ్డిలు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్రంలో సైకో పాలన జరుగుతోందని కావున సైకోను దింపి ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి పులివెందుల ఎమ్మెల్యేగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అందులో మహిళలకు ప్రవేశపెట్టిన పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, రాష్ట్ర వాణిజ్యం కార్యదర్శి నల్లగారి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొరియర్ ప్రసాద్ రెడ్డి, ఆకుల ప్రసాద్, కొత్తపల్లి జగన్, ఉల్లి మెల్ల బాబు రెడ్డి, కాసిం వల్లి లక్ష్మీదేవి, రహీజా, టీడీపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సింహాద్రిపురంలో..

రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడుకు పట్టం కట్టాలని అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరులు మా రెడ్డి జయ భరత్ రెడ్డి, సింహాద్రిపురం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మారెడ్డి జోగిరెడ్డిలు పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలంలోని కోవర గుంట పల్లె తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలలోని ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయిన మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా : వెనిగండ్ల రాము

**- 35వ వార్డులో విస్తృతంగా పర్యటన**



గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతానని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. 35వ వార్డులో బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని వెనిగండ్ల రాము నిర్వహించారు. హెచ్.పీ గ్యాస్ రోడ్ లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం లో గుడివాడ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

జగన్‌రెడ్డి గుడివాడలో సభలు పెట్టి మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులు పెడితే ఏం ఉపయోగమన్నారు. గత పర్యటనల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం జగన్ రెడ్డి, సిద్ధం సభ పేరుతో మరో సారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని ప్రజలకు వివరించారు. గుడివాడలో విద్యావంతులు, కష్టపడే యువతకు 20 వేల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చంద్రబాబు రూపొందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో, కేంద్ర ప్రభుత్వ నిధులతో మందకొడిగా జరుగుతున్న త్రాగునీటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మిస్తాం. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిస్తే చంద్రబాబు, ఎంపీ వల్లభనేని బాలసౌరి సహకారంతో అభివృద్ధిలో గుడివాడ నియోజకవర్గం ముందు ఉండే విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 35వ వార్డుకు చెందిన స్థానిక యువత 30 మంది రాము సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు.

సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

**- పెనుకొండలో బికె పార్థసారథి ఎన్నికల ప్రచారం**



పెనుకొండ (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని అఖండ మెజారిటీతో గెలిపించాలని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె.పార్థసారథి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం మలసముద్రం గ్రామపంచాయతీ, కోరేవాండ్లపల్లి, మలసముద్రం, జక్కసముద్రంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. అరాచక పాలనను అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా తనకు, శాశనసభ అభ్యర్థి సవితమ్మకు ఓటు వేసి గెలిపించాలని బికె పార్థసారథి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమికి రజకులు అండగా నిలవాలి

**- పిలుపునిచ్చిన యార్లగడ్డ వెంకట్రావు**




గన్నవరం (చైతన్యరథం): రజకులు ఎన్డీయే కూటమికి అండగా నిలవాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరంలోని రోటరీ క్లబ్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన నియోజకవర్గ స్థాయి రజకుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ.. రజకుల అభివృద్ధి, సంక్షేమం ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో రజకులందరూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అండగా నిలిచి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గన్నవరం నియోజకవర్గాన్ని కుప్పంతో పోటీ పడి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. నియోజకవర్గంలో తాగు, సాగు నీటి కష్టాలు తీర్చుతానని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందజేస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని రజకుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని చెప్పారు. రజకులందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి బాలశౌరి గారిని ఎంపీగా గెలిపించాలని కోరారు.

# వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం

***సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో కొత్త వెలుగులు : ముత్తుముల - అర్ధవీడు మండలంలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు, మహిళలు***



గిద్దలూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి జగన్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నవ రాత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. గిద్దలూరు నియోజకవరర్గ పర్యటనలో భాగంగా 13వ రోజు అర్ధవీడు మండలంలోని అచ్చంపేట, బొల్లుపల్లె, పాపినేనిపల్లె, అంకభూపాలెం, నారంపల్లి, అర్ధవీడు, చీమలేటిపల్లె, దొనకొండ, వీరభద్రాపురం, కొత్తూరు, అయ్యవారిపల్లె, చింతమల్లెలపాడు, చిన్నకందుకూరు, పెద్దకందుకూరు, శంఖారాపురం, మొహిద్దిన్ పురం, భోగోలు గ్రామాలలో పర్యటించారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో నియోజకవర్గంపై ఎంతో మమకారంతో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లను వేశామని, త్రాగునీటి సమస్యను పరిష్కరించానని తెలిపారు. నియోజకవర్గం అంటే నా సొంత గ్రామమనే బాధ్యతతో పనిచేశానని తెలిపారు. నియోజవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులనే మమకారం తనకు ఎల్లప్పుడూ ఉంటుందని, ఆ బంధంతోనే తాను గత ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికి ప్రజల మధ్యనే నివాసం ఉన్నానని అన్నారు. రాబోయే ఎన్నికలు మీ ఇంటి బిడ్డకు, పక్క నియోజకవర్గానికి చెందిన వ్యక్తికి మధ్య జరిగే ఎన్నికలు అని, ప్రతి ఒక్కరూ తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకాది గుండెపోటా?..గొడ్డలి పోటా?

***సమాధానం చెప్పి ప్రజల్ని ఓటు అడగాలి : టీడీపీ నేత జ్యోతుల నెహ్రూ***

జగ్గంపేట (చైతన్యరథం): గోకవరం మండలం రంప యర్రంపాలెంలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ప్రచార రోడ్ షో అశేష జనవాహిని మధ్య ప్రజలతో మమేకమే ముందుకు సాగింది. ఈ రోడ్ షోలో జగ్గంపేట జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్, బీజేపీ ఇన్‌ఛార్జ్ దాట్ల కృష్ణ వర్మ తదితరులు పాల్గొన్నారు. అసెంబ్లీకి సైకిల్ గుర్తుకి, పార్లమెంట్‌కి జనసేన తరపున తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారి జగన్మోహన్‌రెడ్డి శవ రాజకీయాలే పరిపాటిగా మారిందని, 2019లో బాబాయిని హత్య చేసిన వారిని పక్కనే నిలబెట్టుకుని ఆ చావును గుండెపోటుగా చిత్రీకరించి ఓట్లు దండుకొని లబ్ధి పొందడం జరిగిందన్నారు. వివేకా హత్య కేసులో సునీత పోరాటం అభినందనీయమని, ఆమె పోరాటం వల్లే ఈ కేసు ఇక్కడి వరకు వచ్చిందన్నారు. సొంత చెల్లెలు కన్నీటితో ప్రాధేయపడినా కనికరం లేకుండా సొంత తోబుట్టువులకు అన్యాయం చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో దళితులపై, బీసీలపైన వైసీపీ నాయకులు దాడులతో పెట్రేగిపోతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపకపోతే రానున్న ఎన్నికల్లో



ప్రజాస్వామ్యం బ్రతికి ఉండదన్నారు. ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతూ... సామాన్య ప్రజానీకానికి జగన్ గుదిబండగా మారాడని నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఒంగోలులో దామచర్ల జనార్ధన్ ఇంటింటి ప్రచారం

***- టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు***



ఒంగోలు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 29వ డివిజన్ (కొనాజేడు బస్‌స్టాండ్)లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ... రాబోయే ఎన్డీయే ప్రభుత్వంలో పేద ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పూర్ టు రిచ్ పథకాన్ని అమలు చేసి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, పింఛను 4000 కి పెంచడం వంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి దేశంలోని మహా నగరాల జాబితాలోకి రాజధానిని నిర్మాణం చంద్రబాబు చేపడతారని తెలిపారు. ఒంగోలు అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారం కోసం మీ తరపున పోరాడుతానని జనార్ధన్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్,డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఏత్తున పాల్గొన్నారు.

# నెల్లూరును ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తాం

**-నన్ను, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించండి**

**- ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు**

నెల్లూరు (చైతన్యరథం): కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాంటి వ్యక్తి నియోజకవర్గ ప్రజలకు దొరకడం చాలా అదృష్టమని, మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు రూరల్ ప్రాంతంలోని రామలింగాపురం, ముత్యాలపాలెం గ్రామాల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి వేమిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబునాయుడు ఒక బ్రాండ్ అని... ఆయనను ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లూరును ఇండిస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తామని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... ప్రజల్ని గాలికొదిలేసి సొంత ఎమ్మెల్యేలను సైతం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి అనేది లేదని, అరాచకం మాత్రం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలోని యువత గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం భారీన పడి పెడదారి పడుతున్నారని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రం తిరిగి కొలుకోవాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల కదన రంగానికి సిద్ధం

### సెంటిమెంట్ ప్రకారం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభం - పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి పరిటాల సునీత సమావేశం



రాప్తాడు (చైతన్యరథం): ఎన్నికల కదన రంగానికి ఇక అంతా సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. రామగిరి మండలం వెంకటాపురంలో పార్టీ ముఖ్యనాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల, తల్లిమడుగుల గ్రామాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తన భర్త పరిటాల రవి హయాం నుంచి ఎప్పుడు ఎన్నికల ప్రచారం కానీ, ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించినా అది కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభించేవారన్నారు. ఆ తర్వాత నేను కూడా ఇదే సాంప్రదాయాన్ని పాటిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో ముత్తవకుంట్ల గ్రామం నుంచే అధికారికంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 18న ఉదయం 10గంటలకు ఈ ప్రచారం ప్రారంభమవుతుంది. సాయంత్రం ముత్తవకుంట్ల, తల్లిమడుగుల గ్రామాల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. గత ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరుపొట్లకు తావివ్వకుండా.. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. తమకు సెంటిమెంట్‌గా ఉన్న ముత్తవకుంట్ల నుంచి ప్రచారాన్ని ప్రారంభించి.. విజయంతో తిరిగి వద్దామన్నారు.

# వైసీపీ కుంభకోణాలను వదిలే ప్రసక్తేలేదు

### - స్పష్టం చేసిన ఎన్డీయే కూటమి నేతలు



తిరుపతి చైతన్యరథం: రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పాలనలో జరిగిన అవినీతి కుంభకోణాలను వదిలే ప్రసక్తే లేదని ఈ దోపిడీ అక్రమాల కుంభకోణాల లోని బాధితులకు న్యాయం జరిగే కోణంలో తాము అండగా నిలుస్తామని దోచేసిన అంకెలు సంఖ్యల లెక్కలు తేలుస్తామని టీడీపీ నరసింహ యాదవ్, జనసేన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ భాను ప్రకాష్ రెడ్డి ఉమ్మడి పార్టీల నేతలు స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల వ్యవహారంలో టిడిఆర్ బాండ్ల ద్వారా కోట్లకు కోట్లు వెనకేసుకున్నారన్నారు.ఈ విషయంపై బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా అని స్థానిక తిరుపతి నేతలకు సవాల్ విసిరారు. ఈ టి డి ఆర్ బాండ్లు అధికార పార్టీ బాండ్ల లేక అభినయ రెడ్డి బాండ్ల అని ప్రశ్నించారు. వైసీపీ తాటాకు చప్పుళ్లకు తాము భయపడమన్నారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలం కోల్పోయిన వైసిపి సానుభూతి పరులైన 342 మందికి టిడిఆర్ బాండ్‌లు ఇచ్చి దాదాపు 1500 మందికి మొండి చెయ్యి చూపించారని ఆరోపించారు. వైసీపీ చేత బాధించబడిన బాధితులకు ఎన్డీఏ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి హరిప్రసాద్ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ కూటమి

### నంద్యాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం: ఎండి ఫరూక్



నంద్యాల (చైతన్యరథం) : రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ కూటమికి ఓటు వేయాలని, నంద్యాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ కూటమి అభ్యర్థి ఎన్.ఎండి ఫరూక్ వ్యాఖ్యానించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గోస్పాడు మండలం, యాలూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ యువ నాయకుడు ఎన్.ఎండి ఫయాజ్ తో కలిసి ఫరూక్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఫరూక్ కోరారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే... రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి తీసుకురాకపోగా..ఉన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరిమేశారని అన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి కోసం ఇతర ప్రాం తాలకు వలసపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకం రోజు రోజుకు పెచ్చుమీరిపోతుందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న జగన్ పాలనను ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో తమ ఓటుతో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ఏకమౌతున్న ప్రజలు

### పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు



పుట్టపర్తి (చైతన్యరథం: వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏది లేదని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సొంత మండలం, నల్లమాడ మేజర్ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ మంజునాథ్‌రెడ్డితో పాటు వైసీపీకి చెందిన మరో 100కుటుంబాలు మంగళవారం టీడీపీలో చేరాయి. వారికి పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా ఏకమౌతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అభివృద్ధి అనేది లేకుండా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనపై నమ్మకం పోయిందని, కాబట్టే ఆ పార్టీని వీడిలో టీడీపీలోకి చేరుతున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సొంతమని పల్లె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆదరించండి : అమర్నాథ్ రెడ్డి

### - టీడీపీలో చేరిన 60 వైసీపీ కుటుంబాలు



చిత్తూరు చైతన్యరథం: మండలంలోని శెట్టివానత్తం, వేణుగోపాలపురం పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మండల అధ్యక్షులు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ,మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ తనయుడు రాహుల్, ఎంపీ అభ్యర్థి తనయుడు రాదే పాల్గొన్నారు. వీరికి టిడిపి జనసేన బిజెపి శ్రేణులు భారీ క్రేన్ ద్వారా గజమాలతో పూలబాట వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. డాక్టర్ థామస్ త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలో లోకి రావాలి.మీడియా సమావేశంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు. డాక్టర్ థామస్ త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలో రావాలని దేవున్ని కోరుకుంటున్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్‌ను ఎంపీగా నన్ను గెలిపించాలని ఎంపీ అభ్యర్థి దగ్గుమల ప్రసాద్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు నిధి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు హేమాద్రి యాదవ్, మండల ఉపాధ్యక్షులు నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాము. టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, రౌడీయిజం, దౌర్జన్యాల రాజ్యం నశించాలి: పులివర్తి నాని

### - మార్పు కోసం నింగినంటిన నినాదాలు

### - టవర్ క్లాక్ వద్ద టీడీపీ శాంతియుత ర్యాలీ



చంద్రగిరి చైతన్యరథం: చంద్రగిరిలో గంజాయి, రౌడీయిజం, దౌర్జన్యాలపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గళమెత్తారు. యువత, ఆడబిడ్డల భవిష్యత్తు కోసం జెండాలు జతకట్టాయి. మార్పు కోసం నినాదాలు నింగినంటాయి. మంగళవారం పులివర్తి నాని ఆధ్వర్యంలో టవర్ క్లాక్ నుంచి నూర్ జంక్షన్ వరకు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. గంజాయి భూతాన్ని తరిమేద్దాం.. చంద్రగిరి అభివృద్ధికి దోహదపడుదాం, రౌడీ రాజ్యం నశించాలి, శాంతిభద్రతలు పరిరక్షించాలంటూ నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ముందెన్నడూ లేనివిధంగా డ్రగ్స్ మాఫియాతో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రాణాంతమైన డ్రగ్స్ గంజాయి, బంగాకు, సారా వంటి మత్తుకు యువకులు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుకు బానిసైన యువత, విద్యార్థులు బాలికల కళాశాల, ఉన్నత పాఠశాలల వద్ద బైకులపై చక్కర్లు కొడుతూ విద్యార్థులను ఈవ్ టీజింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**చంద్రగిరలో రౌడీయిజం నశించాలి...**

చంద్రగిరి నియోజకవర్గాన్ని రౌడీ రాజ్యం నుంచి కాపాడాలని, శాంతిభద్రతలు పరిరక్షించాలని పులివర్తి నాని కోరారు. ప్రశ్నిస్తే దాడులు, గొంతెత్తితే అణిచివేతలు, మాట వినకుంటే అక్రమ కేసులతో అధికార పార్టీ అరాచకాలు సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రాభివృద్ధే చంద్రబాబునాయుడు ధ్యేయం

- మన పిల్లల భవిష్యత్తు కోసమైనా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపు
- 12వ డివిజన్లో ఆత్మీయ సమావేశంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** చంద్రబాబునాయుడి తపన అంతా రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసమైనా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ 12వ డివిజన్ అయ్యప్పనగర్ గొట్టిపాటి బ్రహ్మయ్య వీధిలోని నివాసితులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. జనసేన, బీజేపీ నాయకులు కూడా వారి శక్తి వంచన లేకుండా తూర్పు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీగా కేశినేని చిన్నిని గెలింపించడానికి కృషి చేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాకపోయినా ఆయనకు ఏమీ కాదని కానీ రాష్ట్రం మాత్రం అభివృద్ధిలో వెనుకడుగు వస్తోందని చెప్పారు. జగన్మోహన్రెడ్డి పాలనలో 33 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని చెప్పారు. జగన్ ప్రభుత్వం ప్రభుత్వ దుకాణాల్లో కల్తీ మద్యం అమ్ముతూ ఐదు లక్షల మంది చనిపోయారని చెప్పారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పకపోతే ఇలాంటి అరాచకాలు మరింతగా కొనసాగుతాయన్నారు.



చంద్రబాబునాయుడు తపన అంతా రాష్ట్రాభివృద్ధి కోసమేనని అన్నారు. చంద్రబాబునాయుడు కోసం కాకపోయినా మన పిల్లల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. గతంలో చంద్రబాబునాయుడిపై రాళ్ళు వేసినప్పుడు ఆ రాయిని తాము చూపిస్తే వైఎస్సార్సీపీ నాయకులు ఎద్దేవా చేశారన్నారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా చంద్రబాబు నాయుడు ప్రకటిస్తే... అమరావతి రాజధానిగా వద్దని చెప్పిన వ్యక్తి జగన్మోహన్రెడ్డి అన్నారు. దీనిపై ఆలోచించి ప్రజలు ఓటు వేసేటప్పుడు నిర్ణయం తీసుకోవాలన్నారు.

జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడం మరియు యువత భవిష్యత్తు కోసమే బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఏర్పాటైందన్నారు. నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అండగా ఉంటున్న గద్దె రామ్మోహన్‌ను మూడో సారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో మంచితనంతో కాకుండా సంచి (నగదు) తో ఎన్నికల్లో గెలవాలని వైఎస్సార్సీపీ నాయకులు ప్రయత్నిస్తుందన్నారు. ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్, ఎంపీగా కేశినేని శివనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.

బీజేపీ నాయకుడు దిలీప్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌పై ప్రధాని నరేంద్రమోడికి ప్రత్యేకమైన దృష్టి ఉందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. మరో సారి రాష్ట్రంలో జగనమోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పరిస్థితులు మరింతగా దిగజారుతాయన్నారు.

కార్పోరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ.. అయ్యప్పనగర్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు 25 సంవత్సరాలకు పైగానే అనుబంధం ఉందన్నారు. ఏ సమస్య ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరైనా నాకు ఇది కావాలని అడిగిన వెంటనే సహాయం చేసే వ్యక్తి గద్దె రామ్మోహన్ అన్నారు. ఎన్నికల సమయం కాబట్టి గద్దె రామ్మోహన్ ప్రజల దగ్గరకు రావడం లేదని, ఎల్లప్పుడు ప్రజల మధ్యనే ఉ ండే వారన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో రూ.150 కోట్లు వచ్చాయని కౌన్సిల్ సమావేశంలో కాగితాలు చూపించారని, ఇప్పటికి ఒక కోటి రూపాయలు కూడా కార్పోరేషన్ ఖజానాకు జమకాలేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తాయన బుజ్జి, జి. వెంకటేశ్వరరావు, కామినేని రవి, అబ్దుల్ కరీమ్, చందు తదితరులు ఉన్నారు.

## ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెప్పేందుకు జనం సిద్ధం
- రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మీర్జా మాజేద్ రజా



**పామర్రు (చైతన్యరథం):** వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని, అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మీర్జా మాజేద్ రజా ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి టీడీపీ కూటమి సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం పామర్రులో నిర్వహించిన మీడియా సమావేశంలో మీర్జా మాజేద్ రజా మాట్లాడుతూ... ముఖ్య మంత్రి నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తున్నారని, వారికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించడమే కాకుండా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ, దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. గత ఐదేళ్లుగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని, ఇసుక ధరలు భారీగా పెంచడంతో నిర్మాణ రంగం కుదేలైందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్... అనంతరం మాట మార్చి మడమ తిప్పారని అన్నారు. మద్యపాన నిషేధం చేసిన అనంతరమే ఓట్లు అడుగుతానన్న జగన్... ఇప్పుడు ఏం మొఖం పెట్టుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తున్నారని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులను మూలన పెట్టిన జగన్... మూడు రాజధానుల పేరుతో వికృత క్రీడకు తెర తీశారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగు తున్న వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ఎక్కడ అభివృద్ధి అనేది లేదన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు... ఇదే చివరి అవకాశమని, రాబోయే ఎన్నికల్లో జగన్ కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజేద్ రజా పేర్కొన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

- ఎన్నికల ప్రచారంలో అయితాబత్తుల ఆనందరావు
- సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపు



**అమలాపురం (చైతన్యరథం):** రాష్ట్రం బాగు పడాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. నియోజకవర్గం ఉప్పల గుప్తం మండలం చల్లపల్లి గ్రామం వాసాలతిప్పలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు అరిగేల నానాజీ ఆధ్వర్యంలో తెలుగు యువత అధ్యక్షతన అమలాపురం మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్.. అమలాపురం నియోజకవర్గం తెలుగు దేశం జనసేన బి జె. పి. పార్టీ ఉమ్మడి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపిచాలని ఓటర్లని అభ్యర్థించారు. చంద్రబాబునీ ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఆయన ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలుకు వివరించారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

## నందిగామను అగ్రస్థానంలో నిలుపుతాం : తంగిరాల సౌమ్య

- కూటమి అధికారంలోకి రాగానే రూ.4వేలు పింఛన్
- 4 వార్డు ఇంటింటి ప్రచారంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం):** నగర పంచాయతీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతానని ఎన్డీయే కూటమి ఉమ్మడి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నాలుగోవార్డులో కూటమి నేతలతో కలసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మానిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. రైతు రుణ మాఫీ, రైతు భరోసా, రైతులకు గిట్టుబాటు ధరలు అందించడంతోపాటు, గ్రామాలతో పాటు పట్టణంలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైన్‌లు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నసమయంలో నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వేసవిలోనూ తాగునీటి ఎద్దడి లేకుండా తగు ప్రణాళికతో సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. సైకో జగన్ పాలన వచ్చిన తర్వాత కనీస అభివృద్ధి కరువైందన్నారు. ఉపాధి లేక, పంటలకు గిట్టుబాటు ధరలు లేక, విద్యుత్ చార్జీల భారంతో అన్నదాతలు, గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఇక్కడి మొండితో వసూల్ బ్రదర్స్ గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కనీస అభివృద్ధి చేయకపోగా, భూకబ్జాలు, అక్రమణలు, ఆ పార్టీ నేతల దౌర్జన్యాలు, అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం తప్ప ప్రజల సంక్షేమ పట్టించుకోని వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చేనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి, టీడీపీ కూటమి తరుపున పోటీచేస్తున్న తనకు ఎమ్మెల్యేగా మరో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు, పలువురు బీజేపీ జనసైనికులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమంతో కూడిన అభివృద్ధికి సహకరించాలి

– అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్



**మైలవరం (చైతన్యరథం):** రాష్ట్రంలో సంక్షేమంతో కూడిన అభివృద్ధికి సహకరించి.. సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని నియోజకవర్గ బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలను కోరారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూరాయపాలెం, నల్లకుంటలలో తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే వసంతతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వీరితో పాటు జనసేన, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ ప్రచారంలో భాగస్వామ్యులయ్యారు. తెదేపా కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటి ప్రజలకు వివరించారు. 'బీసీలకు రక్షణ చట్టం' తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము. 50 సం.లకే పింఛన్ ఇస్తారని, స్థానిక సంస్థల ఎన్నికలో 24% శాతం వున్న రిజర్వేషన్ 34% శాతానికి పెంచడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ కుటుంబాలకు అండగా నిలుస్తానన్నారు. ఇంటింటికీ మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్, ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టింపు చేసి పేదలను సంపన్నులను చేస్తామని హామీ ఇచ్చారు.

నాకు, విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాధ్ (చిన్ని)కి, మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి ఆశీర్వదించవలసిందిగా కోరుతున్నానని ప్రజలకు పిలుపునిచ్చారు.

# రోజురోజుకూ శృతిమించుతున్న వైసీపీ ఆగడాలు

**– ఎన్నికల కోడ్ వేళ బరితెగిస్తున్న అధికారపార్టీ గూండాలు**

**– పెదనందిపాడు ఘటనను ఖండించిన గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం నాయకులు**

**ప్రత్తిపాడు (చైతన్యరథం):** రోజురోజుకూ వైసీపీ అగడాలు శృతిమించుతున్నాయని, ఎన్నికల కోడ్ వేళ బరితెగిస్తున్నారని గుంటూరు జిల్లా బీసీవిభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదనందిపాడులో టీడీపీ బీసీసెల్ కన్వీనర్ కల్వకూరి వెంకట్రావుపై వైసీపీ గూండాల దాడికి తెగబడటం దుర్మార్గమని, ఘటనలో గాయపడిన వెంకట్రావును వేములకొండ మంగళవారం పరామర్శించారు. దాడికి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఒక ఫ్యాక్షనిస్టు చేతిలో ఉందని, జగన్ అండ చూసుకుని కిందస్థాయి వైసీపీ నేతలు రౌడీల మాదిరి ప్రవర్తిస్తూ దాడులకు తెగబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ తెచ్చి యువతను పెడదారి పట్టేలా చేస్తున్న జగన్ రెడ్డి అండ్ కో... కొంతమందిని తమ ప్రైవేటు సైన్యంగా మార్చుకుంటున్నారని అన్నారు. చంద్రబాబుకు మద్దతుగా ఉత్తరాంధ్ర నుండి బీసీలు సైకిల్ యాత్ర చేపడితే, పుంగనూరులో వారిపై దాడి చేశారని, బట్టలు విప్పి అవస్థలకు గురి చేయడం దుర్మార్గమన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో బీసీ (బొందిలి) వర్గానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాంసింగ్‌పై వైసీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారని, రేపల్లెలో అక్కని వేధిస్తున్న వారిని నిలదీసినందుకు అమర్నాథ్ గౌడ్ అనే బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం ఉద్దవోలు గ్రామానికి చెందిన కృష్ణ మాస్టారు (ఏగిరెడ్డి కృష్ణ)ని రాజకీయ కక్షతో అధికార పార్టీ నాయకులు కారుతో ఢీకొట్టి, ఇనుప చువ్వలతో కళ్లు పొడిచి, రాడ్డుతో తలపై మోది చంపేశారని, గుంటూరు జిల్లా పల్నాడులో తోట చంద్రయ్యను వైసీపీలో చేరాలని వేధించి, జై జగన్ అని నినదించమనగా నిరాకరించి జై టీడీపీ... జై చంద్రబాబు...



అన్నందుకు నడిరోడ్డుపై గొంతు కోసి హత్య చేశారని అన్నారు. పల్నాడు జిల్లా జంగమేశ్వరపాడులో అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామం నుండి తరిమేసి, వివాహం కోసం వచ్చిన కంచర్ల జల్లయ్యను దారికాచి కొట్టి చంపారని, కడప జిల్లా ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను సైతం పొట్టనబెట్టుకున్నారని అన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై దాడులకు తెగబడుతున్న వైసీపీ నేతలు... రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బీసీ బిడ్డ... అరాచక శక్తులను ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టడానికి, అరాచకాన్ని అణచివేసి బీసీల బతుకుల్ని బాగు చేసే చంద్రబాబును గెలిపించుకోవడానికి అడుగులు వేస్తామని సవాల్ చేస్తున్నామని అన్నారు. బీసీ నాయకుడు వెంకట్రావుపై దాడి చేసిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వేములకొండ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## తోట త్రిమూర్తులుకు 18 నెలలు కాదు..18 ఏళ్లు శిక్ష వేసినా సరిపోదు

**- తోటకు ఎమ్మెల్యే టికెట్ రద్దు చేయాలి**

**- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్ డిమాండ్**



మంగళగిరి (చైతన్యరథం): దళిత యువకులకు శిరోముండనం చేసి అత్యంత ఘోరంగా అవమానించిన తోట త్రిమూర్తులును వైసీపీ నుంచి భర్తరఫ్ చేసి మండపేట ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్ డిమాండ్ చేశారు. దళితులకు శిరోముండనం కేసులో దోషి అయిన తోట త్రిమూర్తులుకు ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. 1996 డిసెంబర్ 9 న ఐదు మంది దళిత యువకులపై దాడి చేసి వారికి శిరోముండనం చేసి యావత్ దళిత జాతిని తోట త్రిమూర్తులు అవమానించారని అన్నారు. తోట త్రిమూర్తులు 1994 ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశారు. నాటి ఎన్నికల్లో తోట త్రిమూ ర్తులు ఎన్నికల రిగ్గింగ్‌కు పాల్పడగా బీఎస్పీ నుంచి పోలింగ్ ఏజెంట్లుగా కూర్చున్న దళిత యువకులు అడ్డుకున్నారు. దీన్ని మనసులో పెట్టుకుని తోట త్రిమూర్తులు దళిత యువకులపై కక్షకట్టి వారిపై దాడి చేసి శిరోముండనం చేయించాడు. అక్రమ కేసులు పెట్టి వేధించాడు. తోట త్రిమూర్తులు దళితులను అవమానించినన తీరుకు ఆయనకు 18 నెలలు కాదు..18 ఏళ్ల శిక్ష వేసినా సరిపోదు. దళితులంటే జగన్ రెడ్డికి ఓటు బ్యాంకు మాత్రమే. అందుకే దళితులను అవమానించిన వారికి జగన్ రెడ్డి టికెట్లు ఇస్తున్నాడు. మాయ మాటలు చెబుతూ దళితులను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పబ్బం గడుపుకుంటున్న జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

## నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తా

**- యార్లగడ్డ వెంకట్రావు**




**గన్నవరం (చైతన్యరథం):** నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరంలోని రోటరీ క్లబ్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన నియోజకవర్గ స్థాయి నాయిబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభంజనం కొనసాగుతోందని, వచ్చేది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సంకీర్ణ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కులవృత్తులు చేసుకొని జీవనం సాగించే నాయిబ్రాహ్మణులు నేటికీ వెనుకబడి ఉండటం బాధాకరమన్నారు. బీసీలకు వెన్నెముక తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేసిన ఆయన రాబోయే ఎన్డీయే ప్రభుత్వంలో నాయిబ్రాహ్మణుల అభ్యున్నతికి అవసరమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయించేందుకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గన్నవరంలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

## ప్రైవేటు విద్యాసంస్థలను ఆదుకుంటాం

**- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హామీ**

**నెల్లూరు (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ప్రైవేటు విద్యా సంస్థలను ఆదుకుంటామని నెల్లూరు పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని పీఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన నెల్లూరు సిటీ, రూరల్, ఆత్మకూరు, కోవూరు నియోజకవర్గాల ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రైవేటు టీచర్ల ఆత్మీయ సమావేశంలో సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు. నెల్లూరులోని మోదరన్ స్కూల్స్ కరెస్పాండెంట్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 2,000 వేలమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... వేలమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు విద్యాసంస్థలకు ఎలాంటి మంచి జరగలేదని, అనేక చిన్నచిన్న పాఠశాలలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ అని.. నిరుద్యోగులను, బీఈడీ, డీఈడీ చేసిన వారిని ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌ను నిలిపివేసి వారి ఉన్నత చదువుల ఆశలపై నీళ్లు చల్లిందని అన్నారు. చంద్రబాబు సీఎం అయితే పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తిరిగి తీసుకొస్తారని వ్యాఖ్యానించారు. టీడీపీ హయాంలో 10



సంవత్సరాలు ఉన్న రెన్యువల్‌ను ఈ ప్రభుత్వం 3 ఏళ్లకు తగ్గించిందని, మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి దాన్ని 8 ఏళ్లకు పెంచిందన్నారు. రేపు కూటమి ప్రభుత్వం వస్తే రెన్యువల్ పీరియడ్‌ను 10 ఏళ్లకు పెంచేలా చూస్తామన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ ఇచ్చేదానిపై సరైన నిర్ణయం తీసుకుని రద్దు చేసేలా ప్రయత్నిస్తామన్నారు. ప్రైవేటు టీచర్లకు హెల్త్ కార్డులు ఇచ్చేలా మావంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని వసతులు కల్పించేలా ప్రయత్నిస్తామని చెప్పారు. ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తామని వేమిరెడ్డి పేర్కొన్నారు.

## ఎన్నికల సంఘానికి బొండా ఉమా ఫిర్యాదు

**- కోడ్ ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి**

**అమరావతి (చైతన్యరథం):** ఎన్నికల ప్రవర్తన నియమావళిని పదేపదే ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. మంగళవారం అమరావతిలోని ఎన్నికల కమిషనర్ ను కలిసిన ఆయన ఈ మేరకు తన ఫిర్యాదును అందజేశారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో వైసీపీ నాయకులు, నియోజకవర్గానికి చెందిన 63,64 డివిజన్ల కార్పొరేటర్లు నడిరోడ్డుపై పెద్దఎత్తున నినాదాలు చేస్తూ... వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంపై తాను ఇప్పటికే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశానని, అయినా వారు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కొంతమంది అధికారులు అధికారపార్టీ నేతలకు ఊడిగం చేస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అధికారపార్టీ నాయకుల ఆగడాలు, పోలీసుల నిర్లక్ష్యంపై ఇప్పటికే తాను సి విజిల్ యాప్ లో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



చేయడం జరిగిందని, ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతోనే తాను నేరుగా రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాల్సిందేనని, అందుకు ఎవరూ అతీతులుకారని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన అధికారులు, పోలీసు అధికారులను ఎన్నికల విధుల నుండి తక్షణమే తప్పించాలని బొండా ఉమా డిమాండ్ చేశారు.





**కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో - ఆర్డినేటర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు పిల్లి సత్యనారాయణమూర్తి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కరప మండలం యండమూరు గ్రామం తీపర్తి వెంకన్న కాపు, 100 మంది కార్యకర్తలు కలిసిచ వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.**

# అన్ని సర్వేల్లో ప్రభంజనం సృష్టిస్తున్న

## టిడిపి+జనసేన+బీజేపీ కూటమి

| సర్వే సంస్థ పేరు | | | ఇతరులు |
|---|---|---|---|
| ఇండియా టుడే | 17 | 08 | 0 |
| సిఎన్ఎన్ న్యూస్ | 18 | 07 | 0 |
| ఇండియా టీవీ | 17 | 08 | 0 |
| ఏబీపీ న్యూస్ | 20 | 05 | 0 |
| న్యూస్ ఎక్స్ | 18 | 07 | 0 |
| జన్మత్ పోల్స్ | 17 | 08 | 0 |
| స్కూల్ అఫ్ పాలిటిక్స్ | 23 | 02 | 0 |
| పీపుల్స్ రైట్ | 23 | 02 | 0 |
| పయనీర్ పోల్ | 18 | 07 | 0 |
| ఇండియా న్యూస్ | 18 | 07 | 0 |
| జీ న్యూస్ | 17 | 08 | 0 |